www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
01 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:320

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## తెలంగాణకు మళ్లీ అమిత్ షా

- విమోచన దినోత్సవంలో పాల్గొనేందుకు..
- రాష్ట్రంపై స్పెషల్ ఫోకస్



**విశాలభారతి, హైదరాబాద్:** మరోసారి తెలంగాణలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారు.. ఈమేరకు తెలంగాణ బీజేపీ కార్యచరణ రూపొందిస్తుంది.ఈ పర్యటనలో అమిత్ షా పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. అలాగే వరంగల్ వేదికగా కేంద్రం ఆధ్వర్యంలో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. గతేడాది నుంచి సెప్టెంబర్ 17వ తేదీను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్రం అధికారికంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈసారి వరంగల్‌లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర భద్రత దళాలతో వరంగల్‌లో కవాతు నిర్వహణకు ప్లాన్ రూపొందిస్తున్నారు. ఈ కవాతులో అమిత్ షా గౌర వందనం స్వీకరించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు తెలంగాణపై బీజేపీ హైకమాండ్ ఫోకస్ పెంచిన నేపథ్యంలో అమిత్ షా పర్యటన ఆసక్తి కరంగా మారింది..



## మోడీజీ నోరు తెరుస్తారా?

### అదానీ అక్రమాలపై మాట్లాడండి

- ఆదానీ గ్రూప్ తో దేశం పరువుపోతోంది
- జాయింట్ పార్లమెంటరీ కమిటీతో విచారణ జరపండి
- జీ 20 సమావేశాల్లో విదేశీ నేతలు మాట్లాడితే ఏం సమాధానం చెప్తారు?
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నల వర్షం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

అదానీ గ్రూప్ వ్యవహారం మరోసారి హైలైట్ అవుతోంది. వందల మిలియన్ల డాలర్లను అజ్ఞాత ఇన్వెస్టర్లు అదానీ గ్రూప్ స్టాక్స్ లో ఇన్వెస్ట్ చేసి లబ్ధి పొందారని 'ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ ' ఆరోపించింది. మారిషస్ కేంద్రంగా పనిచేస్తున్న 'అజ్ఞాత' ఇన్వెస్ట్ మెంట్ ఫండ్ల ద్వారా పెట్టుబడులు వచ్చినట్టు చెప్పింది. దీంతో అదానీ గ్రూప్ మరోసారి వార్తల్లోకెక్కింది. గతంలో హిండెన్ బర్గ్ సంస్థ ఆరోపణల తర్వాత మరోసారి ఒసీసీఆర్పీ ద్వారా అదానీ చిక్కుల్లో పడింది. అదానీ స్టాక్స్ కూడా నష్టాలు చవిచూశాయి. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మరోసారి ఈ వ్యవహారంపై మండిపడ్డారు. ముంబైలో జరిగే ఇండియా కూటమి సమావేశాలకోసం వచ్చిన రాహుల్ గాంధీ, అదానీ వ్యవహారంపై ప్రత్యేకంగా మీడియా సమావేశం పెట్టి మరీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. ఇప్పటికైనా అదానీ గ్రూప్ పై ప్రధాని నోరు తెరుస్తారా అని ప్రశ్నించారు. పెట్టుబడులతో అదానీ గ్రూపు షేర్ల ధరలు కృత్రిమంగా పెంచారని, షేర్ల పెరుగుదలతో వచ్చిన సొమ్ముతో అదానీ ఎన్నో ఆస్తులు కొన్నారని, అదానీ పోర్టులు, ఎయిర్ పోర్టులు కొనుగోలు చేశారని, ఈ డబ్బంతా ఎవరిది..? అని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. గతంలో వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ కి సెబీ క్లీన్ చిట్ ఇచ్చిందని, అదానీకి క్లీన్ చిట్ ఇచ్చిన వ్యక్తి ఇప్పుడు ఎన్డీటీవీలో డైరెక్టర్ గా ఉన్నారని, దీన్నిబట్టి అదానీ గ్రూపులో ఏదో తప్పు జరుగుతోందని అర్థమవుతోందన్నారు రాహుల్ గాంధీ.

**దేశం పరువు తీస్తున్నారు..**

అదానీ గ్రూప్ కి మద్దతు తెలుపుతున్న కేంద్రం, దేశం పరువు తీస్తోందని మండిపడ్డారు రాహుల్ గాంధీ. జాయింట్ పార్లమెంటరీ కమిటీతో ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. హిండెన్ బర్గ్ గ్రూప్ ఆరోపణలు, ఆ తర్వాత OCCRP ఆరోపణలతో అదానీ గ్రూప్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైందని, ఇంకా కేంద్రం వారిని వెనకేసుకు రావడం ఏంటని ప్రశ్నించారు రాహుల్ గాంధీ. జీ20 సమావేశాల్లో విదేశీ నేతలు అదానీ గ్రూప్ కుంభకోణంపై ప్రశ్నిస్తే ఏం సమాధానం చెబుతారన్నారు. ప్రధాని మోదీకి ఈ అదానీ గ్రూప్.. ఎందుకు అంత ప్రత్యేక సంస్థగా మారిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థపై స్వారీ చేసేందుకు అదానీకి ఎందుకు అనుమతిస్తున్నారని సూటిగా ప్రశ్నించారు రాహుల్.



## కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ టీపీ విలీనం!

### తెలంగాణ లో ముగిసిన వైఎస్సార్‌టీపీ శకం

- ఢిల్లీలో సోనియా, రాహుల్ తో వైఎస్ షర్మిల భేటీ
- సెప్టెంబర్ 2 తర్వాత పార్టీ విలీనం ప్రకటన
- తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో షర్మిలది కీ రోల్..
- కర్ణాటక నుంచి రాజ్య సభ..?, కడప నుంచి ఎంపీ సీటు?
- పాలేరు పాలిటిక్స్‌కు చెక్.. 'తుమ్మల' కు లైన్ క్లియర్?

**ఎన్నికలకు సమయం ముంచుకొస్తుండడంతో తెలంగాణలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ దూకుడుగా ఉండగా.. ఇంకా ప్రతిపక్షాలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. బీజేపీ కన్నా వేగంగా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. రాష్ట్ర నాయకత్వానికి ఆదేశాలు జారీ చేస్తూనే కేంద్ర నాయకత్వం కూడా ప్రత్యేక దృష్టి సారించింది. ఢిల్లీ స్థాయిలో తెలంగాణ రాజకీయాలు మారుతున్నాయి. ఈ క్రమంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల పార్టీ విలీనం ఢిల్లీ పెద్దలు చూసుకుంటున్నారు. గతంలో పలుమార్లు జరిగిన చర్చలు గురువారంతో కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, అగ్ర నాయకుడు రాహుల్ గాంధీతో షర్మిల సమావేశం కావడంతో ఇక వైఎస్సార్ టీపీ కాంగ్రెస్ పార్టీలో విలీనం దాదాపుగా ఖరారైంది. షర్మిల విలీనంపై విస్తృతంగా చర్చలు చేస్తున్నారు.**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :**

'రాజన్న' రాజ్యం రావాలి.. వైఎస్సార్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చాలన్న ఉద్దేశ్యంతో వైఎస్సార్ తెలంగాణ పార్టీని స్థాపించిన వైఎస్సార్ తనయురాలు షర్మిల పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసేందుకు రంగం సిద్ధం చేసింది. తండ్రి రాజశేఖర్ రెడ్డి అభయ 'హస్తం' గుర్తు తో ప్రజల్లో ఉండాలని నిర్ణయం తీసుకుంది. ఇక పై తెలంగాణ లో వైఎస్సార్ టీపీ శకం ముగియనుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి అంటే తెలియని వారు ఉండరు. ఆయన ప్రజలకు అందించిన పథకాలను ఎవ్వరూ మరువరు. '108' సేవలు, 'ఆరోగ్య శ్రీ' పథకం పేదలకు కార్పొరేట్‌వైద్యం అందించడంతో పాటు గుండె సంబంధ సమస్యలతో బాధపడే చిన్న పిల్లలకు ఉచితంగా వైద్యం అందించి రాజకీయ చరిత్ర పుటల్లో నిలిచారు. ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా వైఎస్సార్ పనిచేస్తున్న సమయంలోనే హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించారు. అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వాదం తెరమీదకు రావడం, కేసీఆర్ రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేయడం ఆ తర్వాత సోనియా నిర్ణయం తీసుకుని ప్రత్యేక రాష్ట్ర ప్రకటన చేయడం అంతా ఐదేండ్ల కాలంలో జరిగింది.

కేసీఆర్ పాలనలో దివంగత నేత వైఎస్సార్ పథకాలు క్రమంగా మరుగున పడిపోవడంతో షర్మిల రాజకీయాల్లోకి వచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కోడలిగా రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. ఎన్నో అవాంతరాలు ఎదురొచ్చినా.. కేసులు పెట్టినా.. కోర్టు చుట్టూ తిరిగి, ఒంటరి పోరాటంతో పాదయాత్రను పూర్తి చేశారు. అనంతరం తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తారన్న వార్తలు రావడం, కర్ణాటక కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ తో కలిసి చర్చలు నిర్వహించారు.

అనంతరం వైఎస్ షర్మిల ఢిల్లీ పర్యటనతో కాంగ్రెస్ లో చేరిక ఖరారైంది. ఇన్నాళ్లు వైఎస్సార్ టీపీ నుంచి ఖమ్మం జిల్లా పాలేరు నుంచి పోటీ చేసి అసెంబ్లీలో అడుగుపెట్టాలని ఆశించినా.. నిరాశే ఎదురైంది. మరో వైపు కాంగ్రెస్ పార్టీలో తుమ్మల చేరుతారన్న వార్తలు రావడంతో షర్మిలను కేంద్రం కాంగ్రెస్ నేతలు

..మిగతా |2| లో



## ఎలాంటి నోటిఫికేషన్లు లేవు..

- ఆ ప్రచారం నమ్మొద్దు
- సీఎండీ ప్రభాకర్‌రావు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాలకు ప్రస్తుతం ఎలాంటి నోటిఫికేషన్లు లేవని, తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని టీఎస్ ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు సూచించారు. ఇటీవల తన పేరుతో మణుగూరులో ఓ వ్యక్తి నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చినట్టు తెలిసిందన్నారు. ఈ నకిలీ అపాయింట్‌మెంట్స్‌పై విజిలెన్స్ అధికారుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. ఎవరైనా విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెబితే పోలీసులకు ఫిర్యాదు చేసి కేసులు పెట్టాలని సూచించారు. అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఉద్యోగం అయినా పరీక్షలు, అర్హతలు, ఇంటర్వ్యూల ఆధారంగానే వస్తాయని సీఎండీ ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు.

## ప్రగతిభవన్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

- కేసీఆర్‌కు రాఖీ కట్టిన ఆయన అక్కా చెల్లెళ్లు
- పాదాభివందనాలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్న సీఎం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలు ప్రగతిభవన్‌లో ఘనంగా జరిగాయి. సీఎం కేసీఆర్‌కు ఆయన అక్కలు, చెల్లెళ్లు రాఖీ కట్టి ఆశీర్వదించారు. రక్షాబంధన్ సందర్భంగా ప్రేమానురాగాలు, అనుబంధాలకు ప్రగతిభవన్ వేదికగా నిలిచింది. తమ సోదరుని పట్ల తమకు ఉన్న ప్రేమను రాఖీ కట్టడం ద్వారా తెలియజేశారు. సీఎం కేసీఆర్‌కు రాఖీ కట్టిన వారిలో అతని అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, లలితమ్మ, చెల్లెలు వినోదమ్మ ఉన్నారు. తమ సోదరునికి రాఖీ కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ తన అక్కలకు పాదాభివందనాలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయన సతీమణి శోభమ్మ పాల్గొన్నారు. ఆమెకు కూడా కేసీఆర్ అక్కలు ఆశీర్వాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. రక్షాబంధన్ సందర్భంగా నగరంలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం కనిపించింది. చిన్నాపెద్దా అంతా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకున్నారు.



## రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

### భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

విశాల భారతి, హైదరాబాద్ :అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయతకు ప్రతిరూపం రాఖీ పండుగ అని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు ,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తన ప్రతి అడుగు లో అడుగేసి నడుస్తున్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, అక్కా చెల్లెళ్లకు, అన్నదమ్ములకు, దేశ వ్యాప్తంగా గొప్పగా జరుపుకుంటున్న ప్రజలందరికీ ఆయన రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం కోమటిరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆయన నివాసం లో రాఖీ కట్టారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపి అయన ఆశీర్వాదం తీసుకున్నారు.



## తుమ్మలన్నా.. పార్టీలోకి రండి

- ఆహ్వానించిన పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి
- త్వరలో పార్టీలో చేరే చాన్స్
- పాలేరు లేదంటే కూకట్ పల్లి నుంచి బరిలోకి
- తుమ్మలను పట్టించుకోని బీఆర్ఎస్ పెద్దలు

**- విశాలభారతి, హైదరాబాద్:**

బీఆర్ఎస్ పార్టీలో టిక్కెట్ లభించకపోవడంతో అసంతృప్తికి గురైన తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ లో చేర్చుకునేందుకు ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ లోని తుమ్మల నివాసంలో టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు మరికొంత మంది నేతలు వెళ్లి కలిశారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. కాంగ్రెస్ లో చేరే ఉద్దేశం ఉండటంతోనే వారిని తన నివాసానికి తుమ్మల ఆహ్వానించారన్న ప్రచారం జరుగుతోంది. రేవంత్ రెడ్డితో పాటు సీనియర్ కాంగ్రెస్ నేతలు సుదర్శన్ రెడ్డి, మల్లు రవి కూడా ఉన్నారు. వారందరినీ తుమ్మల నాగేశ్వరరావు

..మిగతా |2| లో

# కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ టీపీ విలీనం!

మొదటిపేజీ తరువాయి



బజ్జగించారని తెలుస్తోంది. మొదట తెలంగాణ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేయాలని, ఆ తర్వాత ఏపీ రాజకీయాల్లోకి పంపి పార్టీని బలోపేతం చేసేందుకు సోనియా, రాహుల్ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. కాగా తెలంగాణ లో జరిగే ఎన్నికల్లో వైఎస్ షర్మిల ప్రభావం తప్పకుండా ఉంటుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.అంతే కాదు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను కూడా షర్మిలకు అప్ప గించేందుకు కేంద్రం కాంగ్రెస్ నేతలు నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచిన విషయం తెలిసిందే.. కాగా షర్మిలకు అక్కడి నుంచే రాజ్య సభకు పంపాలని కాంగ్రెస్ భావిస్తోందని తెలుస్తోంది. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం లో ఎన్నికలు పూర్తి చేసుకుని ఏపీ లో కడప నుంచి పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. దీంతో వైసీపీ వ్యతిరేక ఓట్లను షర్మిల సొమ్ము చేసుకుంటుందని పార్టీ భావిస్తోంది. ఇక పాలేరు పాలిటిక్స్‌లో షర్మిల ఫోకస్ కు చెక్ పడ్డట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ అసంతృప్త నేత 'తుమ్మల' కాంగ్రెస్‌లో చేరుతున్నాడన్న వార్తలతో ఆయనకు పాలేరు లైన్ క్లియర్ అయినట్లు చెప్ప వచ్చు. తెలంగాణ రాష్ట్రానికి షర్మిల కోడలుగా వ్యవహరిస్తూనే ఇక్కడ తన మార్క్ చూపుతుందా? లేక ఏపీలో తండ్రి వారసత్వంగా కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసి తండ్రికి తగ్గ కూతురిగా చరిత్రలో నిలుస్తుందా? అన్నది తేలే వరకు ఎదురుచూడక తప్పదు.. మరో వైపు సెప్టెంబర్ 2 లేదా 4న టీ కాంగ్రెస్ అభ్యర్థుల లిస్టు రానుంది. అప్పటివరకు షర్మిల చరిష్మా ఏంటో తేలనుందని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది.



# తుమ్మలన్నా.. పార్టీలోకి రండి

మొదటిపేజీ తరువాయి

శాలువాలతో సన్మానించారు.

**తుమ్మల వద్దకు కనీస రాయబారం పంపని బీఆర్ఎస్ హైకమాండ్**

ఖమ్మం జిల్లా సీనియర్ నేత తుమ్మల నాగేశ్వర రావు బలప్రదర్శన చేసినా బీఆర్ఎస్ హైకమండ్ పట్టించుకోవడం లేదు. వేములవాడ ఎమ్మెల్యేకు టిక్కెట్ నిరాకరించినా సలహాదారు పదవి ఇచ్చి సర్ది చెప్పారు. మహేందర్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు. ఇతర అసంతృప్త నేతల్ని బుజ్జగిస్తున్నారు. కానీ తుమ్మల నాగేశ్వరరావు పార్టీలో ఉన్నా లేకపోయినా ఎలాంటి సమస్యా లేదన్నట్లుగా వ్యవహరిస్తూండటంతో.. ఇక పార్టీ మారడం ఖాయమన్న నిర్ణయానికి తుమ్మల అనుచరులు వచ్చారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించడంతో ఇక ఆ పార్టీలో చేరిక ఖాయమనుకుంటున్నారు.

**బుజ్జగించేప్రయత్నం చేయని బీఆర్ఎస్ హైకమాండ్**

తుమ్మలకు రాజ్యసభ సీటుగానీ, ఎమ్మెల్సీ అవకాశంగానీ ఇస్తామని బీఆర్ఎస్ పెద్దలు బుజ్జగిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ల అయితే ఇదంతా నిజం కాదని, ఈ ప్రచారం బీఆర్ఎస్ గేమ్ ప్లాన్‌లో భాగమని తుమ్మల వర్గీయులు కొట్టి పారేస్తున్నారు. తుమ్మల బీఆర్ఎస్‌లో కొనసాగే ఆలోచనతో లేదంటున్నారు. బీఆర్ఎస్ కూడా తుమ్మల పార్టీ మారితే జరిగే నష్టంపై అంచనాలు వేస్తున్నదే తప్ప ఆయనతో మాట్లాడేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు కనిపించడం లేదని అంటున్నారు. ఉమ్మడి జిల్లాలో 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ఒక్క సీటే గెలిచిందని, ఇప్పుడు అంతకు మించిన నష్టం ఏమీ ఉండదని కేసీఆర్భావిస్తున్నట్టు చర్చ సాగుతోంది. భద్రాద్రి జిల్లా ఎమ్మెల్యేలను.. అభ్యర్థులను కేసీఆర్ సమవేశానికి పిలిచారు కానీ.. తుమ్మలను పరిగణనలోకి తీసుకోలేదని అంటున్నారు.

**పాలేరు నుంచి పోటీ .. కూకట్ పల్లి కూడా ప్రచారంలోకి !**

పాలేరు నుంచి పోటీ చేయాలన్న పట్టుదలతో తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. అయితే పాలేరు నుంచి పోటీకి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏర్పాట్లు చేసుకున్నారు. దీంతో ఖమ్మం సిటీ లేకపోతే.. కూకట్ పల్లి నుంచి తుమ్మల నాగేశ్వరరావు పోటీ చేయవచ్చన్న ప్రచారం జరుగుతోంది. తుమ్మల నాగేశ్వరరావు తాన రాజకీయ జీవితంలో ఖమ్మం జిల్లా నుంచే రాజకీయాలు చేశారు. ఇప్పుడు హైదరాబాద్ వెళ్తారని ఆయన వర్గీయులు అనుకోవడం లేదు. ఖమ్మం నుంచే పోటీ చేస్తారని భావిస్తున్నారు.



# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

**– టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్**
**– రాఖీ కట్టిన తెలుగు మహిళా నాయకురాలు షకీలారెడ్డి**

**హైదరాబాద్, విశాల భారతి :**
రక్షా బంధన్ ను సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ కు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో.. టీడీపీ తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి ఆధ్వర్యంలో రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయత అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని మహిళలను ఎంతో గౌరవించే సంప్రదాయం మన దేశానికి ఉందన్నారు. అలాంటి సంప్రదాయాన్ని అనుసరించి రాఖీ పండుగ జరుపుకుంటున్న అక్కా చెల్లెల్లం దరికీ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# అమెరికా పర్యటనకు బండి సంజయ్

- 10 రోజులు అక్కడే..
- సెప్టెంబర్ 2న అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోషియేషన్ వార్షికోత్సవంలో ప్రసంగం
- సంజయ్‌కు రాఖీ కట్టిన ముస్లిం సోదరులు



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అమెరికాకు బయలుదేరి వెళ్లారు. ఈ రోజు తెల్లవారుజామున యూఎస్ వెళ్లిన ఆయన పది రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. సెప్టెంబర్ 2వ తేదీన అట్లాంటాలో జరిగే అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోషియేషన్ 15వ వార్షికోత్సవంలో బండి సంజయ్ ప్రసంగించనున్నారు. వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, న్యూజెర్సీ, డల్లాస్ సహా పలు రాష్ట్రాల్లో అయన పర్యటన ఖరారయింది. ఈ సందర్భంగా పలు ఎన్ఆర్ఐ సంఘాలతో బండి సంజయ్ సమావేశమవుతారు. యూఎస్ సందర్శన నేపథ్యంలో న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ బిల్ బోర్డుపై సంజయ్ నిలిచారు.

అమెరికా పర్యటనకు ముందు కరీంనగర్ నగరంలోని పలువురు ముస్లిం సోదరులు బండి సంజయ్కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోదరభావ అనుబంధానికి చిహ్నంగా నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష.. మనమిద్దరం.. ధర్మానికి, సమాజానికి, దేశానికి రక్షా అనే ఆలోచనతో జరుపుకునే పండుగే రాఖీ పౌర్ణమి అని బండి సంజయ్ పేర్కొన్నారు. దేశ, రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వాతావరణంలో దేశవ్యాప్తంగా రాఖీ పౌర్ణమి జరుపుకుంటున్న హిందువులందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ప్రతి నిత్యము దేశ రక్షణ కోసం, ధర్మం కోసం, సమాజం కోసం, పేదల బాగు కోసం, ముందుకు సాగినప్పుడే రక్షాబంధన్కు సార్ధకత ఉంటుందని పేర్కొన్నారు. అన్నాచెల్లెల అనురాగానికి చిహ్నంగా నిలిచిన రక్షాబంధన్ ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని.. దేశంలోని సోదరి భావాన్ని పెంపొందించాలని బండి సంజయ్ కుమార్ కోరారు.



# సెప్టెంబరు 3 నుంచి టీచర్ల బదిలీలు

- విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి
- కోర్టు తీర్పు ప్రకారం బదిలీలు చేయాలని మంత్రి ఆదేశం

**విశాల భారతి, స్టేట్ బ్యూరో :** తెలంగాణలో సెప్టెంబరు 3 నుంచి టీచర్ల బదిలీల ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. టీచర్ల పదోన్నతులు, బదిలీలపై గురువారం విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. కోర్టు తీర్పునకు లోబడి బదిలీలు చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. పారదర్శకతతో బదిలీల ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. దీనిపై విధివిధానాలు రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలని టీచర్లకు సమాచారం ఇవ్వాలని, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అక్టోబరు 3లోపు టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. శుక్రవారం లేదా శనివారం ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముంది.

కోర్టు వివాదాలతో కొన్ని నెలలుగా ఆగిన ఉపాధ్యాయుల బదిలీలకు హైకోర్టు బుధవారం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనిపై ప్రభుత్వం జనవరిలో తీసుకువచ్చిన జీవో 5 అమలును నిలిపివేస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసింది. బదిలీలను కొనసాగించడానికి అనుమతించింది. సమర్థనీయమైన పాలనలో భాగంగా తెలంగాణ విద్యాచట్టంలోని సెక్షన్ 78 (2) ప్రకారం బదిలీలతోపాటు పదోన్నతులిచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందని పేర్కొంది. బదిలీల్లో ఉపాధ్యాయ సంఘాల నేతలకు అదనంగా 10 పాయింట్లు కేటాయించడానికి సమర్థనీయ కారణం కనిపించలేదని పేర్కొంది. దంపతులను మాత్రం కలిసి ఉండనివ్వాలని, వారికి సంబంధించిన నిబంధనలో జోక్యం చేసుకోవడంలేదని హైకోర్టు తెలిపింది. అన్ని బదిలీలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని పేర్కొంది. నిబంధనల చెల్లుబాటుపై పూర్తిస్థాయిలో వాదనలు వింటామంటూ విచారణను వాయిదా వేసింది.




# టీఎన్జీవో మహిళా కమిటీ ఆధ్వర్యంలో రక్షాబంధన్

**హైదరాబాద్ ప్రెసిడెంట్ ముజీబ్ హుసేనీకి రాఖీ కట్టిన మహిళలు**

**హైదరాబాద్, విశాల భారతి :** టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు గురువారం జిల్లా అధ్యక్షుడు ముజీబ్‌హుసేనీ, కార్యదర్శి ఎస్. విక్రమ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్‌రాజ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఉమర్‌ఖాన్, ఏపీఆర్వో మహ్మద్‌అబ్దుల్ వహీద్, ముస్తఫా షరీఫ్‌కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ జిల్లా మహిళా ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. మహిళా లీడర్లు బి. జానకి, బి. సుజాత, జి.గీతా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏ గౌరవ వేతనం పెంచిన రాష్ట్ర ప్రభుత్వం



**ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** గ్రామ సంఘాల సహాయకుల(వీఓఏ)కు తెలంగాణ ప్రభుత్వం రాఖీ పండుగ కానుక అందించింది. వీఓఏల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. రూ. 3,900 నుంచి రూ. 5 వేలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనపు సాయం రూ. 3 వేలతో కలిపి నెలకు రూ. 8 వేలు అందుకోనున్నారు వీఓఏలు. ప్రభుత్వ నిర్ణయంతో 17,608 మంది వీఓఏలకు లబ్ధి చేకూరనుంది. ఈ సందర్భంగా వీఓఏలు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి హరీశ్‌రావుకు రాఖీలు కట్టి మహిళలు ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# అమిత్ షా, ఖర్గే తెలంగాణకు టూరిస్టులు

**– మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శలు**



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** భారత్ రాష్ట్ర సమితి (భారాస) నినాదాల పార్టీ కాదని.. నిజం చేసి చూపించే పార్టీ అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత యాతాకుల భాస్కర్ హరీశ్‌రావు సమక్షంలో భారాసలో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో భాస్కర్‌కు హరీశ్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌ను విమర్శించే వాళ్లు రాష్ట్ర పరిస్థితిని చూసి మాట్లాడాలన్నారు. తెలంగాణకు కేంద్రహోంమంత్రి అమిత్ షా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే టూరిస్టుల్లాంటి వారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ ఆశయాలను నిజం చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని.. దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న పార్టీ భారాస అని చెప్పారు.



# ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

- పీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి

**హైదరాబాద్, విశాల భారతి :** రక్షాబంధన్ అనేది అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలోని ఆయన నివాసంలో రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సోదరీమణులు మమతారెడ్డి, రూపరెడ్డి మధుసూదన్‌కు రాఖీ కట్టి ఆశీర్వదించారు.



# రాబోయే 3 రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌కు సమీపంలో పశ్చిమమధ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తు వద్ద ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, సెప్టెంబర్ 4వ తేదీ వరకు వాయవ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో మరో ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని, వీటి ప్రభావంతో తెలంగాణ రాష్ట్రం వైపు దిగువస్థాయిలో గాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆవర్తనాల ప్రభావంతో రెండు మూడు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో తేలిక పాటి నుంచి ఒక మోస్తారు, భారీ వర్షాలు కొన్ని చోట్ల పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. సెప్టెంబర్ 2, 3,4 తేదీల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు మూడు రోజులు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# జగన్, విజయసాయి విదేశీ పర్యటనకు ఓకే అనుమతించిన సీబీఐ హైకోర్టు

**విశాలభారతి, హైదరాబాద్:**
విదేశీ పర్యటనలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని ఏపీ సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి పెట్టుకున్న పిటిషన్లపై సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇద్దరూ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి మంజూరు చేసింది. జగన్ అక్రమాస్తుల కేసులో వీరిద్దరూ ఏ 1, ఏ 2 నిందితులుగా ఉన్నారు. గతంలో సీబీఐ అరెస్ట్ చేయడంతో బెయిల్ పై బయటకు వచ్చారు. బెయిల్ షరతుల్లో పాస్ పోర్టు కోర్టుకు సరెండర్ చేయాలని.. కోర్టు అనుమతితోనే విదేశాలకు వెళ్లాలన్న నిబంధన ఉంది. ఈ కారణంగా వారిద్దరి పాస్ పోర్టు కోర్టు అధీనంలో ఉంటుంది. విదేశీ పర్యటనకు వెళ్లాల్సినప్పుడల్లా కోర్టు అనుమతి తీసుకుంటూ ఉంటారు. తాజాగా జగన్, విజయసాయిరెడ్డి వేర్వేరుగా విదేశీ పర్యటనలకు వెళ్లాలని పిటిషన్లు దాఖలు చేశారు. సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది.

సీఎం జగన్మోహన్ రెడ్డి యూకే కు వ్యక్తిగత పర్యటనకు వెళ్లానున్నారు. సెప్టెంబర్ రెండు నంచి పన్నెండో తేదీ వరకూ ఆయన యూకే పర్యటనలో ఉండనున్నారు. యూకేలో సీఎం జగన్ కుమార్తెలు చదువుకుంటున్నందున.. వారి దగ్గర కొంత కాలం గడిపి రావాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఈ కారణంగా వ్యక్తిగత పర్యటన కోసం దరఖాస్తు చేసుకుని అనుమతి పొందారు. ఎంపీ విజయసాయిరెడ్డి వచ్చే ఆరు నెలల కాలంలో నెల రోజుల పాటు విదేశీ యూనివర్శిటీలతో ప్రభుత్వ ఒప్పందాల కోసం యూకే, యూఎస్, జర్మనీ, దుబాయ్, సింగపూర్ వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సీబీఐ కోర్టులో ఎంపీ విజయసాయి రెడ్డి సైతం పిటిషన్ దాఖలు చేశారు. విజయసాయి రెడ్డికి కూడా కోర్టు అనుమతి ఇచ్చింది.




# యువత భవిష్యత్తు లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించాలి

**బెల్లంపల్లి ఏసీపీ సదయ్య**

**బెల్లంపల్లి, విశాలభారతి:** రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సొసైటీలోల విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, మహిళ చట్టాలు, భద్రతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసీపీ సదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ మహిళా భద్రత, రక్షణ కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందనే మహిళల్లో విద్యార్థుల్లో భరోసా కల్పించడం కోసం షీ టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, పోలీస్, షీ టీమ్స్ ఇంపార్టెంట్స్ గురించి తెలిపారు. హాక్ ఐ యాప్, షీటీమ్ కంప్లైంట్ QR కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ QR కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను ముఖ్యమైన ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని తెలిపారు. మీరు మీ మిత్రులకు, కుటుంబ సభ్యులకు, గ్రామ పెద్దలకు సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించాలని తెలియజేశారు. సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా విద్యార్థినిలు, మహిళలు తమ వివరాలను గోప్యంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రజలు ఎవరైనా ఎటువంటి సైబర్ నేరానికి గురైన వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి గాని, వెబ్సైట్ www.cybercrime.gov.in కి కాని సంప్రదించినట్లయితే వెంటనే మీరు పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ శంకరయ్య, బెల్లంపల్లి రూరల్ సిఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్ఐ లు ప్రవీణ్ కుమార్, విక్టర్, పోలీస్ సిబ్బంది టీచర్స్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుంపులు గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో కుక్కలు గుంపులుగా గుంపులు తిరుగుతున్నాయి. బయటకు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. నందిపేట్ మండలంలోని మూడు నెలల్లో దాదాపు 70 మందిని కరిచాయి. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి. ప్రైమరీ హెల్త్ సెంటర్ లో కుక్క కాటుకు మందు కోసం బాధితులు వెళితే ఇక్కడ మందు లేదని ఆసుపత్రి సిబ్బంది దురుసుగా ప్రవర్తించిన సందర్భాలు అనేకం. ఇకనైనా సంబంధిత అధికారులు



అనిమల్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ ద్వారా కుక్కలకు కుటుంబ నియంత్రణ ద్వారా వాటి సంతతిని తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు.

# కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన నందిపేట్ మండల విద్యార్థిని

**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండలంలోని జోర్పూర్ గ్రామానికి చెందిన దండి అనంత్ రాధా కూతురు అనన్య కరేటేలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి గురువారం బ్లాక్ బెల్ట్ ను పొందారు. ఈ సందర్భంగా దండి అనంత్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే తమ తమ పిల్లలకు కరేటే నేర్పించాలని అన్నారు. కరాటే నేర్పించడం వలన వారి ఆత్మ రక్షణకు భద్రత ఉంటుందని తెలిపారు.




# అమ్మ రమాబాయి కోరిక నెరవేరింది

**మేడ్చల్ విశాల భారతి :** అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. ఎంతో మంది ఉజ్వల భవిష్యత్తు కోసం తన కుటుంబంలో అందరూ రక్తహీనత వల్ల ఐదుగురు కుమారులను కోల్పోయిన కూడా ఎక్కడ కూడా దిగులు చెందకుండా బాధపడకుండా అంబేద్కర్ కు ధైర్యం చెప్పిన ఏకైక వ్యక్తి రామాబాయ్. ఇప్పుడు మనం కోల్పోయిన బిడ్డలని పొందలేకపోవచ్చు కానీ రాబోయే తరం పిల్లలందరూ మన పిల్లలే అని నమ్మి విశ్వసించిన ఏకాక వ్యక్తి రామాబాయ్, అంబేద్కర్ మాత్రమే. వారు ఇచ్చిన ఈ జన్మను ఆయన పిల్లలుగా ఆయనకు రాఖీ కట్టి సగర్వంగా అంబేద్కర్ ప్రతి ఒక్కరు అని అడుగుజాడల్లో నడిచే విధంగా మనం మాదిరికరంగా జీవించాలని మేడ్చల్ నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్ కమల్ మహారాజ్ తెలిపారు.





# ఆడపడుచులకు అండగా ఉంటా

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ విశాల భారతి:** నియోజకవర్గంలోని ఆడపడుచులకు అన్నయ్యగా అండగా ఉంటానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా వీర్లపల్లి శంకర్ నివాసంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాల్లు, మహిళా కార్యకర్తలు శంకర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు నాగమణి, చౌదరిగూడ మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత, కేశంపేట మహిళా అధ్యక్షురాలు అనసూయ, కొందుర్గు మహిళా అధ్యక్షురాలు వజ్రమ్మ, తదితరులు ఉన్నారు.

# కౌన్ బనేగా షాద్ నగర్‌కా బాదుషా?

- అసెంబ్లీలో పాగా వేసేందుకు పార్టీల తహతహ
- హ్యాట్రిక్ కోసం వ్యూహాత్మకంగా సాగుతున్న "బీఆర్ఎస్"
- కంచుకోటను స్వాధీనం చేసుకునేందుకు "కాంగ్రెస్" కంకణం
- తొలిసారి జెండా పాతేందుకు "బిజెపి" ఉత్సాహం









**షాద్ నగర్ విశాలభారతి:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార, విపక్ష పార్టీలు గెలుపే లక్ష్యంగా వ్యూహాలకు పదును పెడుతున్నాయి. కదనరంగంలోకి దూకేందుకు తమ అస్త్రాలతో సిద్ధంగా వున్నాయి. ఎవరికి వారుగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ షాద్ నగర్ లో జెండా పాతాలని తహతలాడుతున్నారు. హ్యాట్రిక్ విజయంతో అధికారం నిలబెట్టుకోవాలన్న లక్ష్యంతో అధికార బీఆర్ఎస్ ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఇచ్చినప్పటికీ గత 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో వరుస ఓటములతో అధికార పీఠానికి దూరమైన ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ ఈ దఫా ఎన్నికల్లో విజయం సాధించేందుకు గట్టి పోరాటమే చేస్తుంది. అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకు ధీటుగా తెలంగాణలో అధికార సాధన లక్ష్యంగా బీజేపీ దూకుడుగా వెళుతుంది. ఈ విడత విజయం తమదేనని ఎవరికి వారు గట్టి నమ్మకంగా చెబుతున్నారు.

**బిఆర్ఎస్ కు అంజన్ననే అట్రాక్షన్..**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంతో షాద్ నగర్ నియోజకవర్గంలో మరోసారి అధికారం నిలబెట్టుకోవాలన్న లక్ష్యంతో ఉన్న అధికార బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ యే అట్రాక్షన్ గా నిలుస్తున్నాడు. ఏడు పదులు దాటిన వయసులో కూడా ఉత్సాహంగా నవ యువకుడిలా ప్రజల మధ్య తిరుగుతున్నారు. రాజకీయ అనుభవశాలిగా, సౌమ్యుడిగా, పనిచేసే నాయకుడిగా పేరు ఉన్న ఆయన తన అభివృద్ధి కార్యక్రమాలనే ఆయుధాలుగా రెండు విడతలు నియోజకవర్గంలో ఘనవిజయం సాధించారు. ఈసారి అంతకుమించే అన్న తరహాలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. నియోజకవర్గంలో అత్యంత బలంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గంలో విజయం సాధించేందుకు పావులు కదుపుతుంది.

**కాంగ్రెస్ కు ప్రాణం పోసిన "వీర్లపల్లి"**

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఎంపీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ను వీడి అధికార బిఆర్ఎస్ లో చేరడంతో నియోజకవర్గంలో నడిపే నాయకుడు లేక ఇబ్బందులలో వున్న కాంగ్రెస్ కు వీర్లపల్లి శంకర్ నియోజకవర్గంలో ప్రాణం పోసాడనే చెప్పవచ్చు. అగ్రనేతలందరూ బీఆర్ఎస్ లోకి వెళ్లడంతో జీరోకి పడిపోయిన పార్టీని మళ్లీ పోటీలోకి తీసుకువచ్చారు. షాద్ నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు గట్టి పోటీ ఇవ్వగల పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతంలో ఆ పార్టీకి అభిమానుల సంఖ్య ఎక్కువే. వారందరినీ ఒక వేదిక మీదికి తేవడంలో వీర్లపల్లి విజయం సాధించారు. ఇక ఇదే బాటలో మరో నేత కడంపల్లి శ్రీనివాస్ గౌడ్ తగ్గేది లేదు అంటూ తాను కూడా సొంతంగా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు తనదైన శైలిలో కార్యక్రమాలను ముందుకు నడిపిస్తున్నారు. టికెట్ కోసం వీర్లపల్లి శంకర్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ తో పాటు తొమ్మిది మంది పోటీపడుతున్నప్పటికీ ముందుగా అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాలను మాత్రం ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో వీళ్ళు సఫలీకృతం అవుతున్నారు. పార్టీ టికెట్ ఎవరికి కేటాయించిన కలిసి పనిచేస్తే గెలుపు అవకాశాలు ఎక్కువే అని చెప్పవచ్చు.

**కమలం వికసించేనా?**

బిజెపికి షాద్ నగర్ లో అభిమానులు, సానుభూతిపరులు ఉన్నారు. కానీ అది పట్టణానికే పరిమితమైంది. గ్రామీణ ప్రాంతాలలో ఈ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. దీనితో ఈ పార్టీ వైఫల్యాలను చూస్తూ వస్తుంది. ఈ విడత ఈ పరిస్థితిని మార్చి గ్రామీణ ప్రాంతాల్లోకి చొచ్చుకుపోయే కార్యక్రమాలకు బిజెపి శ్రీకారం చుట్టింది. షాద్ నగర్ నుంచి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, మిథున్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి లు టికెట్ ఆశిస్తున్నారు. గతంలో బండి సంజయ్ పాదయాత్రతో నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో కూడా ఉనికిని పెంచుకునే ప్రయత్నం చేసింది. బూత్ ల వారీగా నేతలను, కార్యకర్తలను ఎంపిక చేసి ప్రజల్లో పార్టీకి గుర్తింపు వచ్చేలా కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ వస్తుంది. అయితే ఈ పార్టీకి కూడా నియోజకవర్గంలో గ్రూపుల తాకిడి కొంత ఇబ్బందికి గురిచేస్తుంది. అగ్ర నాయకులు ఎవరికి వారుగా కార్యక్రమాలు చేసుకుంటూ వెళుతుండడంతో పార్టీకి ప్రచారం పెరుగుతున్న పార్టీలో ఉన్న గ్రూపు విభేదాలు బయటికి వస్తున్నాయి. వీటన్నింటినీ పక్కన పెట్టి సమన్వయంతో కలిసికట్టుగా ముందుకు సాగితే ఈ పార్టీ గట్టి పోటీని ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఆ దిశగా అగ్ర నాయకత్వం స్థానిక నేతలను సమన్వయపరచాల్సిన అవసరం ఉంది.



# అద్భుతంగా ప్రారంభించబడిన 50 దినాల ఉపవాస ప్రార్ధనలు

**బెల్లంపల్లి, విశాల భారతి:** గత 10 సంవత్సరాలుగా పాస్టర్ ప్రవీణ్ , సిస్టర్ షారోన్ చే నడిపించబడుతున్న 50 దినాల ఉపవాస ప్రార్ధన లకు జాతి, కుల, మత భేదం లేకుండా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, భారతదేశ నలుమూలల నుండి లక్షల మంది ప్రజలు మన బెల్లంపల్లి పట్టణానికి వచ్చి ప్రార్ధనలలో పాల్గొని దీవించబడుతున్నారు. అలాగే ఈ 11 వ సంవత్సరం 50 దినాల ఉపవాస ప్రార్ధనలు ఈ దినం ఉదయం 7 గంటలకు ప్రారంభించబడినవి. ఈ ఉపవాస ప్రార్ధనలకి వేలమంది ప్రజలు పాల్గొన్నారు. పాస్టర్ ప్రవీణ్ సిస్టర్ షారోన్ ఉపవాస ప్రార్ధన చేయటం ద్వారా దేవుడు మీజీవితాలలో గొప్ప కార్యాలు చేస్తాడని దైవ సందేశం అందించారు. దేశ శాంతి సూచనగా పావురాళ్లను ఎగురవేశారు, వచ్చిన ప్రజలందరినీ దీవించటం జరిగింది.



# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి నివాసంలో కల్హేర్ మండలంలోని ఫతేపూర్ గ్రామానికి చెందిన BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి పిసిసి ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానం పలికారు.

# కుల మతాలకు అతీతంగా రాఖీ పండుగ

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి పట్టణంలో రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకి టౌన్ మైనార్టీ నాయకురాలు నాజిమా అలి రాఖీ కట్టారు. తన మీదున్న అభిమానంతో ఇంత చక్కగా వచ్చి రాఖీ కట్టిన వారికి ఎమ్మెల్యే హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అలాగే ఇటీవల లిటిల్ స్టార్ అవార్డు పొందిన కొడుకు అయాన్ తాజ్ ని ఎమ్మెల్యే సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాగే ఇంకా ఉన్నత స్థాయికి వెళ్లాలని బెల్లంపల్లి కి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'ఖేడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ .. బీసీ కోటాలో నాకివ్వండి..'

**నారాయణఖేడ్, విశాల భారతి:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయించాలని దేవునురి లక్ష్మణ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ప్రెస్ మీట్లో కాంగ్రెస్ పార్టీ అసంఘటిత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవుని లక్ష్మణ్ మాట్లాడారు. నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం గాంధీభవన్లో అప్లై చేసుకున్నారని.. బీసీ కోటాలో తనకు టికెట్ కేటాయించాలని కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రారంభం నుండి పట్టణంలోని మూడు కుటుంబాల నుండి ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నారని, ప్రజలు ప్రస్తుతం మూడు కుటుంబాల నుండి కాకుండా కొత్త వారి కోసం ఎదురు చూస్తున్నారని ఈ క్రమంలో కాంగ్రెస్ హైకమాండ్ చెప్పిన విధంగా బీసీలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. తద్వారా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. కార్యక్రమంలో అనుబంధ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# జామా మసీదు మరమ్మతు కోసం నిధులు కేటాయించిన ఎమ్మెల్యే

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జామా మసీదు మరమ్మతుల కోసం కల్వకుర్తి ఎంఎల్ఎ జైపాల్ యాదవ్ సహకారంతో రూ. 4లక్షల నిధులను కేటాయించారు. జామా మసీద్ అధ్యక్షులు మాసుమ్ కు గురువారం తన నివాసంలో ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాసుమ్ మాట్లాడుతూ.. నిధులు కేటాయించటం పట్ల ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. వెంటనే మసీదు మరమ్మత్తు పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జబ్బార్, అఫ్జల్, నయీమ్, నాయకులు నిట్ట నారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అనుబంధాల రాఖీ.. వెల్లివిరిసిన సంబురం

**షాద్ నగర్, విశాల భారతి:** అన్నాచెల్లి, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ. జీవితాన్ని ఇచ్చిన అమ్మ, అనురాగ, బాధ్యతలను కలబోసిన నాన్నను తన సోదరుల్లో చూసుకుని ఆనందపడుతుంది సోదరి. శ్రావణమాసం పౌర్ణమి రోజున రాఖీ పౌర్ణమి సంబరాలతో ప్రతి ఇంట ఆనందం వెల్లివిరిసింది. గురువారం నియోజకవర్గంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చీరలు, సారెలతో పాటు రాఖీ కట్టిన సోదరీమణులకు కానుకలు ఇచ్చి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. విదేశాల్లో ఉన్నవారు సైతం కొరియర్ ద్వారా రాఖీ పంపుతుండటం విశేషం.



# అన్నా చెల్లెళ్ళ అనుబందానికి ప్రతీక రాఖీ

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల్ గ్రామాలలో రక్షాబంధన్ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్నదమ్ముళ్లకు అక్కా చెల్లెళ్లు రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. రాఖీలతో మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో కళకళలాడాయి. అన్నా చెల్లి అక్క తమ్ముడు ప్రేమ అ ఆప్యాయతలకు అద్దంపట్టే రాఖీ పండుగను ఇంటింటా సోదర సోదరీమణులు ఎంతో ఉత్సాహంగా ఆనందంతో జరుపుకున్నారు. ఉదయం నుంచే ప్రతి ఇంట్లో అన్నా చెల్లెలు ప్రేమకు చిహ్నంగా రక్షాబంధనం కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సోదరి ప్రేమను తెలియజేస్తూ తీపి తినిపించి పండుగను జరుపుకున్నారు. రాఖీ పండుగతో వాడవాడలా రాఖీ దుకాణాలు మిఠాయి దుకాణాలు మహిళలతో కిక్కిరిసిపోయాయి.







# నియోజకవర్గ రహదారులకు మహర్దశ

**రూ.37 కోట్లతో డబుల్ లైన్ బిటి రోడ్లు**



**షాద్ నగర్‌విశాలభారతి:** నియోజకవర్గంలోని పలు రహదారులను డబల్ రోడ్డు నిర్మాణ పనులకోసం రూ .39 కోట్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కృషితో ఫరూఖ్ నగర్, కేశంపేట, నందిగామ మండలాల్లో ఎంతో కాలంగా ప్రజలు ఎదురు చూస్తున్న డబుల్ లైన్ బిటి రోడ్లకు నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉందని అయా మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నందిగామ మండలంలోని చేగూర్ నుండి మామిడిపల్లి వయా సింబియాసిస్ యునివర్సిటీ మీదుగా మసీద్ మామిడిపల్లి వరకు 6 కిలోమీటర్ల డబుల్ లైన్ బిటి రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్లు, కేశంపేట మండలంలోని మంగలిగూడెం నుండి అల్వాల మీదుగా తొమ్మిది రేకుల వరకు డబల్ రోడ్ నిర్మాణానికి రూ.6 కోట్లు, జెపి దర్గా నుండి సంగెం మీదుగా వేములనర్వ వరకు రూ.4 కోట్లు, సంగెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం ప్రత్యేకంగా రూ.2 కోట్లు, ఫరూఖ్ నగర్ మండలంలో కమ్మదనం నుండి పాపిరెడ్డి గూడ గంట్లవెల్లి మీదుగా శేరిగూడ, మధురాపూర్ వరకు రూ .8 కోట్లు, భీమారం నుండి రామేశ్వరం మీదుగా విట్యాల కంసానిపల్లి వరకు రూ.12 కోట్లు నిధులు మంజూరు చేయడంపై ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## సోనూసూద్ ను కలిసిన ఫొటో గ్రాఫర్ రబ్బానీ

ఆమనగల్లు, విశాల భారతి : రంగారెడ్డి జిల్లా కందుకూరు సమీపంలో బిటిఆర్ వెంచర్లో హరితహార కార్యక్రమంలో మొక్కలు నాటడానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సినీ హీరో సోనూసూద్ ను ఫొటో గ్రాఫర్ల జిల్లా కార్యవర్గ సభ్యులు రబ్బానీ కలిశారు. కష్టకాలంలో పేద ప్రజలను ఆదుకుంటూ వారి హృదయాల్లో మెరుగైన స్థానాన్ని సంపాదించుకున్న సోనుసూద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కులం, మతం, ప్రాంతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు తమ సహాయ సహకారాలు అందించిన గొప్ప మనిషి సోనూసూద్ అని వారు కొనియాడారు. సోను భాయ్ జీవితంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని రబ్బానీ ఆకాంక్షించారు.



## వలిగొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

**యాదాద్రి భువనగిరి / వలిగొండ, విశాల భారతి :** వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్, విద్యార్థులకు రాఖీలు, స్వీట్లు పంపిణీ చేసి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఎస్ఐ ప్రభాకర్ కు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లు అనుబంధాలను బలోపేతం చేస్తుందని, సోదరి సోదరీ మణుల మధ్య ఉండే అనుబంధానికి, ప్రేమానురాగాలను అద్దం పట్టే పండుగ కావడంతో మానవ సంబంధాల మెరుగుదలకు, విచక్షణకు ఇది ఎంతో దోహదం చేస్తుందనీ ఆత్మీయుల మధ్య అనుబంధాలకు, ఐకమత్యానికి,పరస్పర సహకారానికి చిహ్నంగా రక్ష బంధనం నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి



**షాద్ నగర్‌విశాలభారతి:** జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కేశంపేట ఎస్ఐ బి ఎస్ఎస్ వరప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 9వ తారీఖున షాద్ నగర్ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉన్నదని ఇప్పటివరకు అయిన కేసులు రాజీ పడొచ్చన్నారు. సామరస్యంగా పరిష్కరించుకోదగ్గ కేసులలో, రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిక్ సిటీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ ఇతర కేసులను పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## మంత్రి మల్లారెడ్డికి రాఖీ కట్టిన ఎంపీపీ ఎల్లుభాయ్

**మేడ్చల్, విశాల భారతి :** షామీర్పేట్ మండలంలోని యాడారం సర్పంచ్ సుజాత, ఎంపీపీ దాసరి వెళ్ళు బాయ్ బాబు మంత్రి మల్లారెడ్డికి రాఖీ కట్టి వారి ప్రేమను చాటుకున్నారు. అలాగే ఆడపడుచులకు ప్రేమతో సారి ఇచ్చి మంత్రి సతి సమేతంగా తన ప్రేమను చాటుకున్నారు.



## ఘనంగా నూలు పూర్ణిమ గాయత్రీ ధారణ యజ్ఞం

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో గురువారం 37వ నూలు పూర్ణిమ గాయత్రి ధారణ యజ్ఞము భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్బంగా ఆలయాన్ని శోభయమానంగా అలకరించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ స్వామి ఊరేగింపు, అఖండ భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు, యజ్ఞాలను చేపట్టారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి పట్టణంలోని పద్మశాలీలు అధిక సంఖ్యలో తరలివచ్చి వేడుకలో పాల్గొన్నారు. ఈ నూలు పూర్ణిమ గాయత్రి ధారణ వేడుకలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు సుంకిరెడ్డిని ఘనంగా సన్మానించారు. గతంలో పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణానికి రాఘవేందర్ రెడ్డి ప్రకటించిన విరాళంలో మిగిలిన విరాళము రూ.1.5 లక్షల చెక్కును ఆలయ కమిటీ నిర్వాహకులకు సుంకిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఎంగళి బాలకృష్ణయ్య, ఉపాధ్యక్షులు భీమనపల్లి దుర్గయ్య, అప్పం శ్రీను, ప్రధాన కార్యదర్శి అవ్వారి శివలింగం, కోశాధికారి గాజుల సత్యరాములు, యువజన సంఘం అధ్యక్షులు మామిడి శెట్టి రవి, ఉపాధ్యక్షులు గంజి సత్యం, పద్మశాలి కులస్తులు ఎంగళి రఘు,చెర్కు రవి, మన్న గిరి, ఎంగళి శ్రీధర్, బోడ నరేష్, గుద్దేటి మహేష్, అప్పం శివ, గుజ్జరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ కు అభినందనలు

**ఆమనగల్లు, విశాల భారతి :** రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గోలి శ్రీనివాస్ రెడ్డిని గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మంద జగన్నాథంలు సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు సుభాష్, చలిచీమల సతీష్, జంతుక కిరణ్ ,సుమన్ నాయక్ పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు రాఖీ కట్టిన కౌన్సిలర్

**భువనగిరి టౌన్, విశాల భారతి :** మున్సిపాలిటీని నిత్యం శుభ్రంగా తీర్చిదిద్దే మున్సిపల్ కార్మికులకు భువనగిరి కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ పండుగను భారత దేశ ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా ఎంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకుంటారన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేస్తూ, నేటి యువత మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టి మహిళలకు భారత దేశ యువత రక్షణగా ఉండాలని ఆకాంక్షించారు. మహిళలను గౌరవించాలని కోరుతూ మున్సిపల్ పారిశుద్ధ విభాగంలో సేవలందిస్తున్న కార్మికులకు అందరికీ రక్షాబంధన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్మికులంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె నరేందర్ , దాసరి మధు దండు రాము ఇటుకల దేవేందర్ గుడ్డెంకి ప్రమోద్ కుమార్, గోపే బాబు పారిశుద్ధ కార్మికులు రాజలింగం నరసింహ లింగం గాయపాక స్వామి శంకరయ్య పడిగెల మైసయ్య యాదమ్మ లక్ష్మమ్మ నిర్మల తలమ్మ ఎల్లమ్మ రేణుక లలిత పాల్గొన్నారు.




## 'మైహోమ్' ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజల ఆమోదం

- **భారీగా ప్రజల హాజరు**
- **విద్య, వైద్య రంగాలపై దృష్టిసారించాలి**
- **స్థానికులకు ఉద్యోగాల కల్పన**
- **సి యస్ ఆర్ ఫండ్ ద్వారా ఎంతో అభివృద్ధి చేశాం**
- **పరిశ్రమ అధికారి రామ్ మోహనరావ్**

**మఠంపల్లి, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా మేళ్ల చెర్వు లో ఉన్న మైహోమ్ సిమెంట్స్ వారు మైనింగ్ విస్తరణ కోసం గురువారం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రజాభిప్రాయ సేకరణకు జిల్లా కలక్టర్ యస్.వెంకట్రావ్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మైహోమ్ యాజమాన్యం చుట్టు ప్రక్కల గ్రామాల అభివృద్ధికి ఎంతోకృషి చేస్తున్నారని వారి సేవలు మరింత విస్తరించాలని కోరారు.వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని నిబంధన ప్రభుత్వం జి ఓ జారిచేయటం జరిగిందని దానిని తప్పక అమలు చేస్తామని పరిశ్రమ అధికారి మునగాల రామ్మోహనరావ్ తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో 81మాట్లాడగా వారు అందరు అనుకూలంగా ఆమోదం తెలపడం జరిగింది.అనంతరం కలక్టర్ యస్. వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను రికార్డ్ చేయడంతోపాటు వీడియో తీయడం జరిగిందని వీటిని సెంట్రల్ కాలుష్య నియంత్రణ మండలికి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పందిళ్ళ శంకర్ రెడ్డి, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమ అడ్వాయిజర్ జగన్నాధ రావ్, డి జి యం హచ్ ఆర్ నాగేశ్వరరావు, ఏ జి యం శ్రీనివాస్,రత్నం, ఆరోగ్యరెడ్డి,ఇతర పరిశ్రమ అధికారులు పాల్గొన్నారు.

## స్కూటీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు.. ఒకరు మృతి



**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మండలం పెంటతాండ గేటు సమీపంలో జాతీయ రహదారిపై గురువారం మధ్యాహ్నం స్కూటీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీ పై ప్రయాణిస్తున్న హైదరాబాద్ అలియాబాద్ కు చెందిన తోకల వినోద్ కుమార్ (30) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు హైదరాబాదు నుండి కల్వకుర్తికి వెళ్తుండగా మార్గమధ్యలో పెంట తండా గెట్ సమీపంలో అచ్చంపేట డిపోకు చెందిన బస్సు ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బలరాం నాయక్ చెప్పారు.



## ఆర్థిక సహాయం అందజేత

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం గోన్ గొప్పుల గ్రామానికి చెందిన ఎస్టిడి గంగాధర్ కూతురు వివాహానికి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాయకులు మాట్లాడుతూ రాఖీ పండుగ కానుకగా అన్నయ్య చెల్లికి సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, భోజ గౌడ్, చరణ్ గౌడ్, బోర్రన్న, శంకర్ దావుద్, శ్రీనివాస్, నర్సారెడ్డి, రమేష్, మహేందర్ రెడ్డి, యూసుఫ్, లింబాద్రి గౌడ్, అజయ్ గౌడ్, నరేష్ జలం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**నిజామాబాద్, విశాల భారతి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక నగర్ శ్రీ చైతన్య బ్రాంచ్ టు పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎలీషా, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు రక్షాబంధన్ నిర్వహించారు. విద్యార్థినిలు విద్యార్థులకు రక్షాబంధనం చేశారు. ఐకమత్యానికి ప్రతీకగా, క్రమశిక్షణకు లోబడి ఉండడానికి రక్షాబంధన్ పండగ విద్యార్థులు స్ఫూర్తి నింపుతుందని పాఠశాల ప్రిన్సిపల్ ఎలిషా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**-మానవత్వం చాటుకున్న కౌన్సిలర్ హేమదేవేందర్**

**షాద్ నగర్ విశాల భారతి:** విద్యుత్ హైటెన్షన్ వైర్లు తగిలి గాయపడ్డ షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటీలోని నారాయణగూడ కాలనీకి చెందిన ప్లంబర్ పవన్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన ప్లంబర్ పవన్ కుటుంబానికి స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ హేమదేవేందర్ ఆర్థిక చేయూతను అందించారు. ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతని కుటుంబ పరిస్థితిని గమనించి కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ స్పందించి తక్షణసహాయంగా రూ.10వేలు గురువారం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా అతని కుమారుడి చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఏడాది పాటు స్కూల్ ఫీజు కడతామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వీరమోని దేవేందర్ యువసైన్యం, తదితరులు పాల్గొన్నారు.



## చాముండేశ్వరి దేవి ఆలయానికి విరాళం

**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండలంలోని సిహెచ్ కొండూరు గ్రామంలో శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా జాతరలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు. దేవాలయానికి ఆర్మూర్ నియోజక వర్గ నాయకులు ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి ఒక్క లక్ష 5వేల రూపాయలను విరాళంగా అందించారు. ఆయన వెంట జిల్లా నాయకులు పెంట ఇంద్రుడు, నందిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్వే రిపోర్టులో గోల్‌మాల్

**ఇందూరు నుంచి అధిష్టానానికి ఫిర్యాదులు..**



**నిజామాబాద్, విశాల భారతి:** కాంగ్రెస్‌లో ఒకప్పుడు పోటీ చేసేందుకు ఎవరా అని ఎదురుచూసే పరిస్థితి నుంచి నేనంటే నేను పోటీకి సై అనే స్టేజ్‌కి వచ్చిందా పార్టీ. ఒక్కో నియోజకవర్గం నుంచి ఆరు నుంచి పది మందికి తగ్గకుండా దరఖాస్తులు చేసుకున్నారు. ఇటీవల గాంధీ భవన్‌లో ఎన్నికల కమిటీ వీటిని స్క్రూటినీ చేసి ప్రతీ నియోజకవర్గానికి ముగ్గురు చొప్పున లిస్ట్ అవుట్ చేసి ఈనెల 4న ఏఐసీసీకి పంపనుంది. ఢిల్లీకి వెళ్లిన తర్వాత అక్కడ ఎక్కువ రోజులు ఆపరు. నాలుగైదు రోజుల్లో సర్వే ఆధారంగా మార్కులను అనుసరించి ఫైనల్ లిస్టును టీపీసీసీకి పంపుతుంది.

ఇక ప్రకటించడమే తరువాయి. అంతా సరిగానే కొనసాగుతున్న సమయంలో ఇప్పుడు కొత్త వివాదం వచ్చి పడింది. కొన్ని జిల్లాల్లో సర్వే టీములతో ఏఐసీసీతో, టీపీసీసీతో సత్సంబంధాలున్న జిల్లా నేతలు తమకు అనుకూలంగా ఉన్న వారికి మంచి మార్కులేసే విధంగా గోల్‌మాల్ చేశారనేది ప్రధాన ఆరోపణ. ఇది గాంధీ భవన్‌లో కొత్త చిచ్చును రేపింది. ఇందూరులో కూడా ఈ తరహాలోనే జరిగిందని గగ్గోలు పెడుతున్నారు. వివిధ నియోజకవర్గాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోని పోటీకి కత్తులు దూస్తున్న అభ్యర్థులు. దీంతో టీపీసీసీకే కాదు ఏఐసీసీకి కూడా ఫిర్యాదులు మొదలు పెట్టారు. మళ్లీ రెండో వ్యక్తికి తెలియకుండా సీక్రెట్ సర్వే చేయాలని ఆ సర్వే రిపోర్టు ఆధారంగానే టికెట్లు ఫైనల్ చేయాలని కోరుతున్నారు. ఈ లెక్కన ఏఐసీసీ ఫైనల్ లిస్టు ప్రకటించినా... జంపింగ్‌లు, లొల్లి, వివాదాలు కొనసాగనున్నాయనే సంకేతాలు ఇప్పట్నుంచే ఆ పార్టీ నేతల వ్యవహారం చూస్తే తెలుస్తుంది.

# ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్ పర్సన్ గా మధు శేఖర్ బాధ్యతలు స్వీకరణ





**బాల్కొండ, విశాల భారతి:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్‌పర్సన్ గా డా.మధు శేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై డా.మధు శేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ వైద్యరంగంలో విశేష అనుభవం కలిగిన డా.మధు శేఖర్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఛైర్‌పర్సన్ గా ముఖ్యమంత్రి కేసిఆర్ నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వారు చేపట్టిన పదవికి తనదైన శైలి పనితీరుతో సరికొత్త వన్నె తేవాలని సూచించారు. సీఎం కేసిఆర్ కి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఛైర్పర్సన్ తో సహా మొత్తం 13 మందితో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ సంస్థ కార్యకలాపాలు నిర్వహించనుంది. ఈ బోర్డ్ లో హెల్త్ సెక్రటరీ వైస్ ఛైర్మన్ గా, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్, నిమ్స్ డైరెక్టర్ ఫైనాన్స్ సెక్రటరీ తదితరులు సభ్యులుగా ఉంటారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం, ఆరోగ్య సంరక్షణ సిబ్బంది కోసం శిక్షణ ఇచ్చే ఉన్నత స్థాయి సంస్థ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మహిళా సాధికారత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆకుల లలిత, మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, నిజామాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ విఠల్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎంబి రాజేశ్వర్, పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

**వేముల గోపీనాథ్**

**శాలిగౌరారం ,విశాలభారతి:** అన్నా చెల్లెళ్లు,అక్కా తమ్ముళ్ల మధ్య ఉండే ఆప్యాయత, మమతానురాగాలు వెలకట్టలేనివని,వారి అన్యోన్యమైన అనుబంధానికి శుభసూచికగా నిలిచే రాఖీ పౌర్ణమి ఒక కుటుంబంలోనే కాక యావత్ సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తుందని సామాజిక ఉద్యమకారులు వేముల గోపీనాథ్ అన్నారు. ఈ సందర్భంగా రాఖీ పండుగను పురస్కరించుకుని సోదరిమణులు రాఖీ కట్టారు.గోపీనాథ్ సోదరీమణులకు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షా బంధన్ ఒక వేడుక మాత్రమే కాదని, కుటుంబ వ్యవస్థ గొప్పదనాన్ని చాటుతుందన్నారు.

# భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన వెంకటేశం



**చిట్యాల,విశాలభారతి:** నల్గొండ జిల్లాలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఉరుమడ్ల గ్రామానికి చెందిన వేముల వెంకటేశం కి భౌతిక శాస్త్రంలో గురువారం ఉత్తర ప్రదేశ్ లోని మోనాడ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. నానో జింక్ ఆక్సైడ్ తిక్/ తిను ఫిలిమ్స్ ఫర్ గ్యాస్ సెన్సింగ్ ఎట్ వారింగ్ ఆపరేటింగ్ టెంపరేచర్స్ఏ కాంప్రహెన్సీవ్ సింథసిస్ అండ్ క్యారక్టరైజేషన్ స్టడీ అనే అంశంపై డాక్టర్ సతీష్ కుమార్ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు డాక్టరేట్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు గ్రామ పెద్దలు మరియు మిత్రులు అభినందించారు.



# పద్మశాలి ఆధ్వర్యంలో యజ్ఞోపవితాధారణ

**పంచగుళ్ల ఆలయంలో నూలు పౌర్ణమి వేడుకలు**

**పాలకుర్తి, విశాల భారతి :** రాఖీ పౌర్ణమి రోజున గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో గుడివాడ చౌరస్తా నందు పంచగుళ్ల దేవాలయం నందు పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీలు నూలు పౌర్ణమిని ఘనంగా,భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పంచగుళ్ళ ఆలయంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి వారికి అర్చకులు గంగు రఘు శర్మ పంచామృతాభిషేకం గణపతి హోమము, యజ్ఞోపవిత ధారణ జరిపారు, అనంతరం పద్మశాలి కులపెద్దలు కులస్థులు జంజం యజ్ఞోపవితాదారణ చేసి గాయత్రీ మంత్రం ఉచ్చరించి భక్తిశ్రద్ధలతో ధరించారు. నూలు పోగు ఉద్భవించిన పవిత్రమైన రోజు నేడు నూలు పౌర్ణమి రక్షా బంధన్ ను పట్టణ పద్మశాలిలు ఘనంగా జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు కులపెద్దలు కాటబత్తిని రమేష్ చిలుకమారి ఉప్పలయ్య చిలుకమారి సోమేశ్వర్, తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, కూరపాటి సుదర్శన్, వైట్ల పుండరీకుడు, కాటబత్తిని సోమేశ్వర్, భారత వెంకన్న, వన్నాల ధనుంజయ, చిలుకమారి శివ, మేడారపు రామస్వామి సోమనారాయణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడ ఒకటే వర్గం అది కారు వర్గమే




**పాలేరు, విశాల భారతి :** మరోసారి బిఆర్ ఎస్ పార్టీ పాలేరు అసెంబ్లీ టికెట్ కందాల ఉపేందర్ రెడ్డి కి ప్రకటించడంతోనే గెలుపు ఖాయమైందని మండల బారాస పార్టీ అధ్యక్షుడు భాషబోయిన వీరన్న అన్నారు. ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, గుడి, బడి, చిన్న, పెద్ద, ధనిక, పేద, కుల, మత, రాజకీయ వర్గ బేధాలతో సంబంధం లేకుండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయడంతో హై కమాండ్ గుర్తించి మరో మారు టికెట్ ప్రకటించిదని దీనితోనే పాలేరు నియోజకవర్గంలో కందాల ఉపేందర్ రెడ్డి గెలుపు తధ్యమని అన్నారు. ఇక్కడ ఆ వర్గం ఈ వర్గం లేదని ఉన్నదల్లా ఒకటే వర్గం అది బిఆర్ఎస్ పార్టీ కారు వర్గమే అని అన్నారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి 125కోట్ల రూపాయల గ్రాంట్ రిలీజ్ చేసిన అధినేత కెసిఆర్ కి, పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రంథాలయం చైర్మన్ కు రాఖీలు కట్టిన బిఆర్ఎస్ మహిళలు





**బెల్లంపల్లి, విశాల భారతి:** రాఖీ పౌర్ణమి పండుగ సందర్భంగా మంచిర్యాల జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ కి బెల్లంపల్లి పట్టణంలోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాల్లు, అక్కలు, చెల్లెలు రాఖీలు కట్టి రాఖీ పండుగ వేడుకలు జరుపుకున్నారు.

# సొందె వీరయ్యకు ఆర్ధిక సాయం



**భద్రాచలం, విశాల భారతి:** ఇటీవల హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో న్యూరో సమస్య తో చికిత్స పొందుతున్న ఆదివాసి ఉద్యమ నేత సొందె వీరయ్య గారిని ఏటిఏ,ఏయస్ పి ,ఏ వి యస్ పి బృందం పరామర్శించి , ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్యం రోజు రోజుకు మెరుగు పడుతుందని,అతి తొందర గానే డిశ్చార్జ్ చేస్తామని ఆస్పత్రి వారు తెలియజేశారు.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రీట్మెంట్ కోసం రూ:1,25,000/ల నగదును వీరయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. భవిష్యత్తులో ట్రీట్మెంట్ కి అవసరమైన నిధులను కూడా అందిస్తామని భరోసా తెలియజేశారు. పరామర్శించిన వారిలో కొర్స వెంకటేశ్వరరావు , కల్లూరి జయబాబు ఏటీఏ రాష్ట్ర అధ్యక్షులు, సోయం హనుమంతరావు ఏటిఏ రాష్ట్ర కోశాధికారి, సోయం కామరాజు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూప నాగేశ్వరరావు ఏ వి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాంద్రు హేమ సుందర్ తదితరులు ఉన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు

**దేవరుప్పుల, విశాల భారతి :** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెన్నమనేని యాదగిరి రావు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహంపై పూల మాలవేసి వారికి శ్రద్ధాంజలి ఘటించిన. బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం ఎంతో సేవ చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో కడవెండి ఎంపీటీసీ దుబ్బాక కవిత, రత్నాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, రిపోర్టర్ నల్ల లక్ష్మీపతి, వార్డు సభ్యులు చెన్నూరి రాంబాబు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాశ బోయిన మల్లేష్, చెన్నూరి నర్సింగారావు, దరగాని రాములు, మారసాని శ్రీను, చింత రామ నరసయ్య, గంగరబోయిన మల్లయ్య, దరగాని శ్రీను, కొండాజి, మాసం పెల్లి మహేందర్, రాములు, కిష్టయ్య, అంజయ్య, చందర్ రావు, వెంకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి రాఖీ కట్టిన బ్రహ్మకుమారి లక్ష్మి



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బందికి బ్రహ్మకుమారి లక్ష్మి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి అందరికీ స్వీట్లు పంచింది. ఇందులో భాగంగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ జ్ఞానేశ్వర్, శంకర్ సింగ్, శివకుమార్ పాల్గొన్నారు.

# అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ : నగేష్



**చిట్యాల,విశాలభారతి:** అనుబంధానికి ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా చిట్యాల లో గురువారం నాడు అక్కా చెల్లెళ్ళు, విద్యార్థినీలకు, మహిళలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సోదర భావంతో ప్రేమానురాగాలకు సూచకంగా జరిపే ఈ రాఖీ పండుగ ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. అక్కా, చెల్లెళ్ళకు అన్నదమ్ము లు ఎల్లప్పుడూ రక్షణగా ఉండాలనే ఉద్దేశంతో జరిపే ఈ రాఖీ పండుగను ప్రజలంతా కలిసి మెలిసి సుఖంగా ఉండాలని కోరుకుంటూ జరుపుకోవాలని కోరారు.

# మణుగూరు లో రక్షాబంధన్ వేడుకలు



**మణుగూరు, విశాల భారతి :** మణుగూరు మండలం లోని కూనవరం గ్రామ పంచాయతీ లో మతాలకు, కులాలకు అతీతంగా రాఖి పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఎం పి టి సి ల ఫోరమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపూడి. కోటేశ్వరరావు కు కులాలకు, మతాలకు అతీతంగా, ముఖ్యంగా ఆదివాసి మహిళలు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గుడిపూడి. కోటేశ్వరరావు మాట్లాడుతూ సోదరీ సోదరుల ఆత్మీయ అనుబందానికి, దృఢవిశ్వాసానికి రక్షా బంధన్ ప్రతీక గా నిలుస్తుంది. రక్షాబంధన్ అంటే అన్నచెల్లెల్లు, అక్క తమ్ముళ్లు ప్రేమానుబంధాలకు, కష్ట సుఖం లలో కలిసి ఉండి తోడు ఉండేది రక్షా బంధన్ అని అన్నారు.



# సీఎం, మంత్రి ఫొటోలకు క్షీరాభిషేకం

**దేవరుప్పుల, విశాల భారతి :** తెలంగాణ ప్రభుత్వం ఐకెపి వివోఏలను గుర్తించి వేతనము పెంచిన సందర్భంగా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి చౌరస్తా అల్లూరి సీతారామరాజు విగ్రహం ఆవరణలో సిఎం కేసీఆర్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మా యొక్క కృషికి ఈ విధంగా గుర్తించినందుకు అందరూ ప్రభుత్వానికి రుణపడి ఉండి కృతజ్ఞత భావంగా ఉంటాము అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓఏలు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిడ్డను కాపాడుకుందాం

**దేవరుప్పుల విశాల భారతి :** ఒట్టే జానయ్య యాదవ్ ను చంపే ప్రయత్నం చేస్తున్నారని,ఒక బీసీ బిడ్డ ఎదుగుదలను ఓర్వలేక అణచివేసే ప్రయత్నాలు చేస్తున్నారని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి టీమ్ నాయకుడు శ్రీ పాల్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానయ్య యాదవ్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని.. మంత్రి జగదీశ్వర్ రెడ్డి జానయ్య యాదవ్ ను రాజకీయంగా అణిచివేయడానికి కుట్రలు జరుగుతున్నాయని.. బీసీలారా ఏకమై జానయ్యకు మద్దతుగా ఉండాలని.. తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏమో అన్నారని యాదవులందరూ మొన్న ఏకమయ్యారని.. ఇప్పుడు జానయ్య యాదవ బిడ్డ కాదా.? ఒట్టే జానయ్య యాదవ్ మిస్సింగ్ పై తలసాని శ్రీనివాస్ యాదవ్ తక్షణమే స్పందించాలని.. బీసీ సంఘం స్పందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రక్షా బంధన్ రోజున అన్నా చెల్లెళ్ల బంధం



**బూర్గంపాడు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, మొరంపల్లి బంజరు గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ పాండవుల.సాయిగీత ప్రసవం కోసం భద్రాచల పట్టణంలోని శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో చికిత్స పొందుతుంది. గురువారం ఉదయం 9 గంటలకు శ్రీ సురక్ష హాస్పిటల్ లో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సూరపనేని.శ్రీక్రాంతి శస్త్ర చికిత్స చేయగా కవలలు జన్మించారు. కాగా రక్షా బంధన్ రోజున అన్నాచెల్లెళ్ల బంధానికి మారు రూపుగా అన్న, చెల్లి లు కవల లు గా జన్మించటం విశేషంగా చోటు చేసుకుంది. రక్షాబంధన్ రోజున అన్న చెల్లి జన్మించడం కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ సురపనేని. శ్రీక్రాంతి కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు డైరెక్టర్స్ డాక్టర్ అక్కినేని లోకేష్, డాక్టర్ సూరపనేని.శ్రీక్రాంతి మాట్లాడుతూ రక్షా బంధన్ రోజున మా హాస్పటల్ నందు మొదటి కాన్పు లోనే కవలలు అన్నా ,చెల్లి కి జన్మనివ్వడం చాలా సంతోషంగా ఉందని, అలాగే తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉన్నారని తెలిపారు.

# రెండు రోజులు స్పెషల్ క్యాంపెయిన్ డేస్



**గరిడేపల్లి, విశాల భారతి :** కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ రావు ఆదేశాల అనుసారం ఎమ్మార్వో బి.కవిత సూచనల మేరకు 2nd SSR2023 లో భాగంగా క్యాంపెయిన్ డేస్ నిర్వహించడం జరుగుతుంది. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రములో మీడియా సమావేశంలో 0209 2023(శని వారం), 03092023(ఆది వారం) రెండు రోజులు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ఉన్నందున,స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లో బీఎల్వోలు అందరూ ,తమ పీఎస్ పరిధిలో ఉదయం 10గం ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు ఓటర్ లిస్ట్ యుక్తముగా అందుబాటులో ఉంచాలన్నారు. కావున 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్క పౌరులు తమ ఓటు హక్కు నమోదు కొరకు స్థానిక పోలింగ్ స్టేషన్ లోని BLO లను కలిసి ఫోరం 6 ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలి అన్నారు. అలాగే ఓటర్ లిస్టు క్షుణంగా పరిశీలించి తప్పు ఒప్పులు ఉన్న యెడల ఫారం 8 నింపి సవరణ చేసుకోగలరు.





# నవతరానికి యువ నేత



- ప్రజల మనసున ఎరిగిన లీడర్
- ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగే నాయకుడు
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చందా సంతోష్ కుమార్..!

**మణుగూరు, విశాల భారతి :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పలు పార్టీలు తనదైన శైలిలో అడుగులు వేస్తున్నాయి. ఎవరికి వారు తమ పంతాన్ని నెగ్గించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఎలాగైనా సరే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర పగ్గాలు చేపట్టేందుకు కీలక ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చేది తమ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేస్తుంది ఇందుకోసం తమ కార్యచరణ మొదలుపెట్టింది. పినపాక నియోజకవర్గం లో 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆయన రేగా కాంతారావును 20వేల అత్యధిక మెజారిటీతో గెలిపించుకున్న పినపాక నియోజకవర్గం ప్రజలు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంత ఉందో మెజార్టీ తోనే అర్థమవుతుంది. తిరగబడదాం తరిమికొడదాం అంటూ సరికొత్త నినాదంతో ప్రజలలో కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుంది. ఈసారి పినపాక నియోజకవర్గం లో 2023 సార్వత్రిక ఎన్నికలు రాజకీయాలలో దుమ్ము రేపనున్నాయి అధికార పార్టీ బీఆర్ఎస్ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ 2023 సార్వత్రిక ఎన్నికలలో పినపాక నియోజకవర్గం లో రాజకీయంగా రెండు పార్టీల మధ్య పోటీ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఈసారి జరగే ఎన్నికలు రసవత్తరంగా ఉంటాయి అని పార్టీలు గెలుపోవటములపై చర్చలు నడుస్తున్నాయి.

ఈ నవతరానికి నాయకుడు, యువతరానికి ఆదర్శప్రాయుడు, ప్రజల మనసున తెలిసిన నాయకుడు, ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగే నేత మన యువ నాయకుడు డాక్టర్ చందా సంతోష్ కుమార్, పినపాక నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంతోష్ కుమార్ ముందడుగులో ఉన్నారు. నేత మన యువ నాయకుడు డాక్టర్ చందా సంతోష్ కుమార్, పినపాక నియోజకవర్గం లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంతోష్ కుమార్ ముందడుగులో ఉన్నారు. డాక్టర్ సంతోష్ కుమార్ విదేశాల్లో ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యను అభ్యసించి వైద్యుడుగా సేవలందించి, 2013 లో రాజకీయ అరంగ్రేటం చేశారు, ఆయన కుటుంబమంతా కాంగ్రెస్ పార్టీలోనే పనిచేశారు ఆయన తండ్రి చందా లింగయ్య దొర ఖమ్మం జిల్లా, బూర్గంపాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1984లో శాసనసభకు ఎన్నికయ్యారు. 2001 లో ఖమ్మం జిల్లా పరిషత్తు జడ్పీ చైర్మన్గా విజయం సాధించారు, తర్వాత ఆయన భార్య చందా భారతి చే రెబల్ అభ్యర్థిగా పోటీ చేయించారు, చందా భారతి జడ్పిటిసి సభ్యురాలుగా కొనసాగారు, ఇలా ఆయన కుటుంబం అంతా కాంగ్రెస్ పార్టీకే అంకితమై నిత్యం ప్రజల కోసం పోరాడుతూ కొనసాగుతున్నారు. సంతోష్ కుమార్ రాకతో కాంగ్రెస్ పార్టీలో నయా జోష్ నెలకొంది, ఆయన ఇచ్చిన ప్రతి పిలుపును విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు.

రాజకీయాల్లో తమదైన ముద్ర వేసుకున్న మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పిటిసి చైర్మన్ చందా లింగయ్య దొర కుమారుడు డాక్టర్ చందా సంతోష్ కుమార్ తనదైన శైలిలో రాజకీయాలలో దూసుకెళ్తున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గ ప్రజల దీవెనలతో గెలుస్తాను అంటూ కాంగ్రెస్ పార్టీలో ధీమాతో ముందడుగులో డాక్టర్ సంతోష్ కుమార్ ఉన్నారు. ఇటు పినపాక మండలంలో కార్మిక క్షేత్రంలో విపరీతమైన ఆదరణ కలిగి ఉన్న వైద్యుడిగా, సేవకుడిగా, కార్మికులు అధికారులు కార్మిక పరిసర ప్రాంత ప్రజలు, రైతులు డాక్టర్ సంతోష్ కుమార్ వెంట ఉంటున్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను తన సమస్యగా భావిస్తూ, సేవలు చేస్తున్నారు.

ప్రజల్లోకి పార్టీ గుర్తును సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ధర్మం కోసం పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం సోషల్ మీడియాలో పత్రికలలో నియోజకవర్గం వ్యాప్తంగా డాక్టర్ సంతోష్ కుమార్ చేస్తున్న సేవలే ఆయనకు నిదర్శనం.

కాంగ్రెస్ అంతర్గత ప్రజాస్వామ్యంలో ఐక్యత, క్రమశిక్షణ నిర్మాణంలో డాక్టర్ చందా సంతోష్ కుమార్ ముందడుగులో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకలాపాలను తనదైన శైలిలో ప్రజల్లోకి తీసుకొని వెళ్లడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ పెద్దల అధిష్టానం అండతో పార్టీ అభ్యర్థిగా ఎన్నికలు రేసులో ముందంజలో ఉన్నారు ఐక్యత క్రమశిక్షణ నిర్మాణంలో అందరిని కలుపుకొని అంకితభావంతో పని చేస్తూ ముందుకు సాగుతున్నారు, డాక్టర్ సంతోష్ కుమార్ కి కాంగ్రెస్ పెద్దల ఆశీస్సులు నిండుగా ఉన్నాయి. పినపాక నియోజకవర్గం ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మమేకమై ఐక్యమత్యంతో అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పనిచేస్తున్నారు. పినపాక నియోజకవర్గం ప్రజలు రేగ కాంతారావు, పాయం వెంకటేశ్వర్లు ఇద్దరూ నియోజకవర్గ ప్రజల్ని ఎలా మోసం చేశారో చూశాము, వాళ్ల భుజాలపై ఎన్ని కండువాలు మార్చుకున్నారో చూసాము, ఈసారి ఎన్నికలలో చందా సంతోష్ ఉంటేనే కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అంటున్నారు నియోజకవర్గ యువకులు, 2023 చందా సంతోష్ కుమార్ ని కాంగ్రెస్ పార్టీలో గెలిపించుకుంటామని నియోజకవర్గ ప్రజలు ధీమావ్యక్తం చేస్తున్నారు.

ఈ సంవత్సరం వచ్చిన వరదలతో నష్టపోయిన రైతు కుటుంబాలకు తన సొంత ఖర్చుతో ఆర్థిక సహాయం ఇచ్చి మీ కుటుంబానికి నేను అండగా ఉన్నానని ప్రజలకు భరోసా ఇస్తున్నారు. పినపాక నియోజకవర్గం లో తనదైన శైలిలో ప్రజా సేవలో నిమగ్నమై ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు, నేనున్నాను అంటూ చిరునవ్వుతో సమాధానం చెబుతూ ప్రజల ప్రజలతో మమేకమవుతున్నారు, భద్రాద్రి పవర్ ప్లాంట్ యువకుల ఉద్యోగుల కోసం, మణుగూరు 100 పడకల ఆసుపత్రి లో డాక్టర్లను నియమించాలని అనేక పోరాటాల్లో ముందుగా నిలబడ్డారు.

ఆదివాసి కుటుంబాలకు అండగా, పోడు భూముల సమస్యల మీద, ఆదివాసి గిరిజన బిడ్డల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేశారు, అగ్నిపత్ పథకాన్ని రద్దు చేయాలని శాంతియుత సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. తన నియోజకవర్గ ప్రజలు బాగుండాలి అనే మనస్తత్వం ఆయనది, ఆలోచించే శక్తి, కష్టపడే తత్వం, తెగించే దమ్ము, పదిమందికి సహాయం చేసే గుణం, ఆపదలో ఆదుకునే మనస్తత్వం, పదిమందితో కలుపుకుపోయే గుణం కలిగివు నిస్వార్థ నాయకుడే చందా సంతోష్ కుమార్, పినపాక నియోజకవర్గం లో వైద్యం అంటే వృత్తిగా కాకుండా మనుషులను బ్రతికించే మహాశక్తిగా నిత్యం ప్రజల కోసమే శ్రమిస్తున్న నాయకుడు పినపాక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చందా సంతోష్ కుమార్ కాంగ్రెస్ బలోపేతం మరియు బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు ఎప్పటికప్పుడు ఎండబడుతూ ప్రజా క్షేత్రంలో దూకుడుగా ముందుకు సాగుతున్నారు. పినపాక నియోజకవర్గం ప్రజలు ఈసారి పినపాకలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజలు అలర్ట్‌గా ఉండాలి

**హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**గరిడేపల్లి , విశాల భారతి :** రాబోయే కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొన్ని దుష్ట శక్తులు మీ వెంట ఉండి మిమ్మల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తాయని హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం ఎర్రకుంట గ్రామంలో జరిగిన గ్రామ దేవతలు ఐన ముత్యాలమ్మ బోనాల పండుగకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన, జరుగుతున్న అభివృద్ధి మీద, ప్రజా సంక్షేమము మీద దైవనుగ్రహం ఉండాలని అన్నారు. అక్కడక్కడ మిగిలి ఉన్న కొన్ని పనులు కూడా పూర్తి చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలకు సంబందించిన పనులే కాకుండా హామీలలో లేని ఎన్నో పనులు చేసినామని గుర్తు చేశారు.ప్రజలందరూ అన్ని రకాల అభివృద్ధి పనులను గ్రహించి అభివృద్ధి వైపు ఉండాలని అన్నారు.రానున్న కాలంలో హుజూర్ నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పట్టణాలు ఇంకా అభివృద్ధి ని చేసుకుందామని అన్నారు.

మసీదు ప్రహరీ గోడ ప్రారంభోత్సవం

దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ముస్లిం కుటుంబానికి షాది ముభారక్ అందిస్తున్నామని హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామములో సిడిసి నిధుల ద్వారా నిర్మించిన మసీద్ ప్రహరీ గోడ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గం లోని ప్రతి మండలలో ఉన్న ఖభారస్తాన్ ,మసీదు లకి సీడీపీ ద్వారా భారీ స్థాయిలోనిధులు ఖర్చు చేసి వాటిని అభివృద్ధి చేశానని , అలాగే షాదిఖానాలు నిర్మించినానని అన్నారు. మరికొన్ని షాదిఖానాలు నిర్మాణ లో ఉన్నాయని ,త్వరలో అవి కూడా పూర్తి చేస్తామని అన్నారు.అనంతరం మదర్సా లో విద్యార్థులతో కలిసి ప్రార్ధనలు చేశారు.పలువురు ముస్లిం మహిళలు ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి కి రాఖీ కట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్,మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,ఎంపీటీసీ మేకల స్రవంతి శోభన్ బాబు,ప్రజా ప్రతినిధులు, మైనారిటీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

# రేగాను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

- పార్టీ మారింది అభివృద్ధి కోసమే
- పోడు భూములు సాధించిన మహా నాయకుడు రేగా
- జిల్లా బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్



**మణుగూరు, విశాల భారతి :** 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి టీఆర్ఎస్ లోకి పోయాడని పదేపదే ఊదరగొడుతున్న, కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ఖబద్దార్. ప్రతిరోజు కొట్లాటలతో కుమ్ములాటలతో గ్రూప్ తగాదాలతో కనీసం ఎవరు పోటీ చేస్తున్నారో కూడా తెలియని దిక్కుతోచని స్థితిలో అయోమయానికి గురవుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు రేగాను విమర్శించే స్థాయి ఒక శాతం కూడా లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారత రాష్ట్ర సమితి అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ అన్నారు. పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అధికారపార్టీలోకి వెళ్ళిన తర్వాతనే నియోజకవర్గం కొన్ని వందల వేలకోట్లతో అభివృద్ధి చెందిందన్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా మణుగూరులో 100 పడకల ఆసుపత్రిని అన్ని రకాల సౌకర్యాలతో అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత ప్రభుత్వ విప్ రేగ కాంతరావుకే చెందుతుందన్నారు. పేదవారు ప్రభుత్వ హాస్పిటల్ లు కాకుండా ప్రైవేట్ హాస్పిటల్స్ కి వెళుతూ గర్భిణీలు కాన్పుకు 30000 చొప్పున ఖర్చు చేస్తున్నారని, వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన తర్వాత ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా మహిళలకు కాన్పులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తారు రోడ్డు బ్రిడ్జిలు, మణుగూరులో పాలిటెక్నిక్ కళాశాల, బిజీ కొత్తూరులో నవోదయ పాఠశాల రేగా సాధించారని తెలిపారు. అశ్వరావుపేట నుండి ఆదిలాబాద్ వరకు లక్షల ఎకరాలకు పోడు పట్టాలు సాధించిన ఏకైక నాయకుడు రేగా కాంతారావు అని కొనియాడారు. తెలంగాణలో 100 స్థానాలకు పైగా గెలుచుకొని టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కొన్ని వేల కోట్లతో పినపాక నియోజకవర్గంను రేగా కాంతారావు అభివృద్ధి చేశారని, ఆవాకులు చవాకులు పేలితే కాంగ్రెస్ నాయకులకు తగిన రీతిలో బుద్ధి చెప్తామని భవాని శంకర్ హెచ్చరించారు.



# ఏసిపి శివరాంరెడ్డి ని కలిసిన జహంగీర్

**యాదగిరిగుట్ట , విశాల భారతి:** చిట్యాల సిఐ గా పనిచేసి ఏసీపీగా పదోన్నతి పొంది రాచకొండ కమిషనరేట్ కి బదిలీ అయిన ఏసిపి శివరాం రెడ్డి ని యాదగిరిగుట్టలో వారి చాంబర్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ జహంగీర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ గౌడ్ మొహమ్మద్ జహీద్ టిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ మొహమ్మద్ ఆసిఫ్ లు పాల్గొన్నారు.



# వరి రైతుకు జీవ ఎరువుల పంపిణీ

**కేవీకే సైంటిస్ట్ ఎ.కిరణ్**

**గరిడేపల్లి, విశాల భారతి :** సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి కీలక ఉత్పత్తులైన జీవన ఎరువులను రైతుకు అందజేసినట్లు కే వి కే మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరెడ్డి గూడెం గ్రామంలో వల్లపుదాసు సైదులు యొక్క సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి ప్రదర్శన క్షేత్రంలో భాగంగా రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులలో వరిని పండించడం జరుగుతుంది అన్నారు.రైతులు రసాయన ఎరువులు మరియు పురుగుమందులు వాడకుండ సేంద్రియ ఎరువులు వాడటం ద్వార భూసారం పెరుగుతుందని దీని నుంచి మంచి దిగుబడినీ పొందవచ్చు అని తెలిపారు. సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన కీలక ఉత్పత్తులైన జీవన ఎరువులు రైతుకు అందజేయడం జరిగింది.చీడపీడల సమస్యలకి జీవన నియంత్రిత పద్ధతులు అయిన జిగురుఆట్టలు, సోలార్ దీపాలు,బవేరియా బాసియన,వర్టిసేలియం లేకని, ట్రైకోడెర్మ,సూడోమోనాస్ లను ఉపయోగించి చీడపిడల్ని నివారణ చేపట్టొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు వీరబాబు,సోమయ్య మంగమ్మ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**షాద్ నగర్ విశాల భారతి:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ & పీజీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.నీతా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాల ప్రస్తుతం షాద్నగర్ నూర్ ఇంజనీరింగ్ కళాశాలలో నడుపబడుతున్నదని, ఇందులో కెమిస్ట్రీ2, ఇంగ్లీష్1, మైక్రోబయోలజీ1 పోస్టులకు అతిథి అధ్యాపకులుగా, కంప్యూటర్ సైన్స్1 కోసం తాత్కాలికంగా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.నీతా తెలిపారు. పై పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థులు సంబందిత పత్రాలతో కళాశాలలో తేది సెప్టెంబర్ 1 నుండి 5 సంప్రదించవలసిందిగా కోరారు. వివరాల కోసం 8341915656, 6300051306, 9885003390 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.



# కార్మికుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి

**తుంగతుర్తి,విశాలభారతి:** కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని వెంపటి గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే కార్మికులకు హక్కులు కలిగాయన్నారు. గత పాలకులు కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలన్నీ నేరుగా వారి వద్దకే చేరుతున్నాయని అన్నారు. ప్రమాదవశాత్తు మరణించే కార్మిక కుటుంబానికి రూ.6.30 లక్షలు, డ్రైవర్ కుటుంబానికి రూ.ఐదు లక్షల ప్రమాద బీమా ప్రభుత్వం ద్వారా కలిగిందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే ర్యాలీకి భవన కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు తూము వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొంకూరి శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు కూరపాటి సోమేశ్ ,కుంభం మహేష్,పోలేపాక రాజేష్,కొమ్ము జనార్ధన్, నాగయ్య, ముత్తయ్య, వీరస్వామి,రామచంద్రు, జయమ్మ, రమణమ్మ, తదితర కార్మికులు పాల్గొన్నారు.




# ఆన్లైన్ మోసాలపై అవగాహన సదస్సు

**బమ్మెరలో కళా జాగృతి నిర్వహించిన పాలకుర్తి పోలీసులు**

**పాలకుర్తి , విశాల భారతి :** జాగృతి పోలీస్ కళా బృందం వరంగల్ నగర పోలీస్ కమీషనర్ రంగనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి 7:15 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మెర గ్రామంలో విద్య పై రోడ్డు ప్రమాదాలు డయల్100 బాల్య వివాహాలు సిసి కెమేరాలు గుట్కగంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో నిర్వహించారు, ముసలి తల్లి తండ్రులను మంచిగ చూసుకోవాలని తదితర అంశాలపై పాటల ద్వార సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శిస్తు1930 సైబర్ టోల్ నంబర్ గురించి చెప్పినారు, ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎస్సై లు శ్రీకాంత్ లింగారెడ్డి గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం యంపీటీసీ దార శారద ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు, గ్రామ సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్ కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఐఏఎస్ శ్రీమతి నాగమణి సభ్యులు హెచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు రత్నయ్య హెచ్ఆర్ఎస్ శ్రీనివాస్ విక్రంరాజ్ నారాయణ చిరంజివి గ్రామ ప్రజలు మొత్తం 300 మంది, పాల్గొన్నారు.



# ఎలిమినేటి కృష్ణారెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు

**భువనగిరి,విశాలభారతీ:** ఎలిమినేటి కృష్ణారెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వడపర్తి గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి కేక్ కట్ చేసి పూలమాలతో శాల్వా కప్పి ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పోతున్న ప్రమోద్ కుమార్ బర్రె జాంగిర్ దేవరకొండ నరసింహ చారి పులిగిల్ల బాలయ్య మచ్చ నరసింహ గౌడ్ దర్గా హరిప్రసాద్ కొల్లూరు రాజు మహేందర్ గుమ్మిడేల్లి రమేష్ శివకుమార్ బొబ్బూరి నరసింహ కార్తీక్ పుట్ట కృష్ణ ఎల్లారెడ్డి షానూర్ రామకృష్ణ మధు కరీం భాయ్ కృష్ణ శ్రీలత మాటూరు బాలేశ్వర్ సాల్వేర్ ఉపేందర్ గణేష్ సత్యనారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యూ/ఏ సర్టిఫికేషన్ తో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి

పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులకు కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. యంగ్ టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి జంటగా రూపొందిన ఈ సినిమా తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెన్సార్ సభ్యుల అభినందనలతో యూఏ సర్టిఫికెట్ పొందింది. సెన్సార్ అనే చివరి అంకాన్ని సక్సెస్ ఫుల్ కంప్లీట్ చేసుకున్న 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమా ఇక తెరపైకి రావడమే తరువాయిగా మారింది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అంటూ మొదటి నుంచి సినిమా టీమ్ చెబుతున్న మాటలు సెన్సార్ యూఏ సర్టిఫికేషన్ తో ప్రూవ్ అయ్యాయని అనుకోవచ్చు. ఈ సినిమా ఐడియల్ రన్ టైం 151 మినిట్స్ తో తెరపైకి రాబోతోంది. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథతో 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ నిర్మాణంలో దర్శకుడు మహేష్ బాబు.పి తెరకెక్కించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా సెప్టెంబర్ 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమా టీజర్, పాటలు, ట్రైలర్ కు మంచి స్పందన వచ్చింది. ఇదే రెస్పాన్స్ రేపు థియేటర్ లోనూ దక్కుతుందని నమ్మకంతో మూవీ టీమ్ ఉన్నారు. మరోవైపు సినిమాను ఆడియెన్స్ కు మరింత దగ్గర చేసేందుకు ప్రమోషన్ టూర్స్ చేస్తున్నారు హీరో నవీన్ పోలిశెట్టి. గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, నెల్లూరులో ఆయన పర్యటిస్తున్నారు. ఈ టూర్స్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది.

# కళాత్మక కాన్వాస్‌లో చెక్కిన శిల్పంలా జాన్వి



తాజా ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారిందిజరీ అంచు కాటన్ చీర.. తలలో తురిమిన అందమైన పూలు.. సూటిగా గుచ్చేసే చక్రల్లాంటి కళ్లు.. పింక్ పెదవులు.. చూడగానే స్టన్నయిపోవాల్సిందే. పాతకాలపు ఆరెంజ్ కాటన్ చీరను ధరించి .. అరవిరిసిన ఆ కురులు.. టాప్ లెస్ లుక్ తో గుబులు రేపుతోంది ఈ బ్యూటీ. సూటిగా గుచ్చేస్తున్న ఆ అందమైన కళ్లు కుర్రకారుకు కంటిమీద కునుకు పట్టనీకుండా చేయడం ఖాయం. మరో కోణంలో చూస్తే వనంలో సీతలా జాన్వీ ఎంతో సాంప్రదాయబద్ధంగా కనిపిస్తోంది. ఇటీవలి కాలంలో జాన్వీ కపూర్ ఎప్పుడూ ఇంత సింపుల్ గా కనిపించలేదు. నిరంతరం బికినీలు.. స్విమ్ సూట్లు.. క్యాట్ వాక్ సాంప్రదాయానికి సింబాలిక్ గా కనిపించేది. కానీ ఇప్పుడు అందుకు భిన్నమైన రూపంతో ఆకట్టుకుంది. ప్రకృతి కళాత్మక కాన్వాస్‌లో సజీవంగా చెక్కిన శిల్పంలా కనిపిస్తోంది. తాజా ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. A ఓవైపు వరుసగా బాలీవుడ్ సినిమాలు చేస్తూనే, ఇప్పుడు టాలీవుడ్ పైనా దృష్టి సారించింది. తెలుగులో ఆరంగేట్రమే యంగ్ యమ ఎన్టీఆర్ సరసన జాన్వీ కపూర్ అరుదైన అవకాశం అందుకుంది. తారక్ తో తొలి అవకాశానికి జాన్వీ చాలా మురిసిపోయింది. నటిగా ఇప్పటికే నిరూపించుకున్న ఈ బ్యూటీ తారక్ తో కలిసి ఎనర్జిటిక్ డ్యాన్సులు చేయడంలో నిరూపించాల్సి ఉంటుంది. ఇక్కడ ఏదీ అంత సులువేమీ కాదు. యంగ్ టైగర్ ఇప్పుడు పాన్ ఇండియా స్టార్. తదుపరి పాన్ వరల్డ్ పైనే గురి పెట్టాడు. ఇలాంటి సమయంలో జాన్వీ కోసం కొరటాల శివ అదిరిపోయే పాత్రను క్రియేట్ చేసి ఉంటాడని అంతా ఊహిస్తున్నారు. సిసలైన రాఖీ పండగ గిఫ్ట్ ని అందించిన జాన్వీకి శుభాకాంక్షలు చెబుతూ...!



# #AshokGalla2 నుంచి సత్య భామగా మిస్ ఇండియా

'హీరో' చిత్రంతో గ్రాండ్ గా డెబ్యూ చేసిన సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన రెండవ సినిమా 'గుణ 369' ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో చేస్తున్నారు. #AshokGalla2 చిత్రానికి క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కథ అందించారు. లలితాంబిక ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నంబర్ 1గా ఎన్నారై (ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కె సాగర్ సహ నిర్మాత కాగా నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో అశోక్ గల్లా కు జోడిగా మిస్ ఇండియా 2020 మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ఈరోజు ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా ఆమెను సత్య భామగా పరిచయం చేశారు. ట్రెడిషనల్ గెటప్‌లో హాఫ్ శారీలో ఆమె అందంగా కనిపిస్తుంది. ప్లజెంట్ స్మైల్ ఆమె పాత్రకు మరింత ఎలిగెన్స్ ని జోడిస్తుంది. అశోక్ గల్లా పుట్టినరోజు సందర్భంగా అతని పాత్రను పరిచయం చేస్తూ గతంలో మేకర్స్ ఒక గ్లింప్స్ విడుదల చేశారు. గ్లింప్స్ అశోక్ గల్లాని యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో ప్రజంట్ చేసింది. ఈ చిత్రంలో అశోక్ గల్లా రగ్గడ్, మాస్ లుక్‌లో కనిపిస్తారు.

# నేషనల్ వైడ్ ఫ్యాన్స్ తో విజయ్ దేవరకొండ లైవ్



తన కొత్త సినిమా ఖుషి ప్రచారంలో భాగంగా నేషనల్ వైడ్ అభిమానులతో క్యూ అండ్ ఏ నిర్వహించారు స్టార్ హీరో విజయ్ దేవరకొండ. యూట్యూబ్, ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ లో ఈ క్యూ అండ్ ఏ లైవ్ స్ట్రీమ్ అయ్యింది. ఫ్యాన్స్ తో జరిపిన ఈ ఇంటరాక్షన్ లో ఖుషి హైలైట్స్ తో పాటు పర్సనల్ లైఫ్ లో తన అభిప్రాయాలు, జీవితాన్ని తాను చూసే పర్స్పెషన్ గురించి డీటెయిల్డ్ గా చెప్పారు విజయ్. ఈ లైవ్ ఇంటర్వ్యూలో ఖుషి హీరోయిన్ సమంత, డైరెక్టర్ శివ నిర్వాణ, ప్రొడ్యూసర్ రవిశంకర్, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహాబ్ ఖుషి జర్నీ గురించి మాట్లాడారు. ఖుషి సినిమాలో నటించడాన్ని ఎంజాయ్ చేశాం. ఈ సినిమాకు సమంత, శివ నిర్వాణ వంటి మంచి టీమ్ దొరికింది. వీళ్లంతా ఎవరి పని వాళ్లు కరెక్ట్ గా చేస్తారు. అలా ఎవరి పని వాళ్లు కరెక్ట్ గా చేస్తే సెట్ లో ఇబ్బందే ఉండదు. ఈ సినిమా ఫస్టాఫ్ లో నేను లవర్ బాయ్ లా కనిపిస్తా. ఆ తర్వాత మ్యారీడ్ బాయ్ గా కనిపిస్తా. నేను ఇప్పటిదాకా హజ్బెండ్ క్యారెక్టర్ చేయలేదు. ఫుల్ ఫన్ అండ్ డ్రామాతో సాగే సినిమా ఖుషి. డైరెక్టర్ శివతో కనెక్ట్ అయ్యేందుకు నాకు ఓ నెల రోజుల టైమ్ పట్టింది. ఫస్ట్ ఏదైనా నచ్చుకుంటే బాగా లేదని ఓపెన్ గా చెప్పేవాడిని. అది చూసిన సమంత ..విజయ్ ఏం చెప్పాలన్నా ఓ పద్ధతి ఉంటుంది..అలా ఫేస్ మీదే చెప్పకూడదు అని సజెస్ట్ చేసింది. శివ నేను కనెక్ట్ అయిన తర్వాత ఆయన మీద నాకు ఎంతో నమ్మకం ఏర్పడింది. పాటల దగ్గర నుంచి ప్రతీది ఆయన డెసిషన్ కే వదిలేశా. ఎందుకంటే శివకు సినిమా పిచ్చి. తన సినిమా ఎలా ఉండాలో ఖచ్చితంగా ఆయనకు తెలుసు. ఆ ఫ్రేమ్ నుంచి బయటకు రాడు. మనం ఏదైనా బాగుంటుందని చెబితే నచ్చితే తీసుకుంటాడు. అది కథకు అవసరం ఉండదు అనుకుంటే ఎందుకు ఉండదో చెబుతాడు. ఖుషి సినిమాలో ఎమోషన్, రొమాన్స్, యాక్షన్ కంటే ఫన్ ను ఎక్కువగా ఎంజాయ్ చేశాను. ఫస్ట్ హాఫ్ లో వెన్నెల కిషోర్ తో మంచి కామెడీ వర్కవుట్ అయ్యింది. అలాగే సెకండాఫ్ లో రాహుల్ రామకృష్ణతో కలిసి నవ్విస్తాను. ఈ సినిమాలోని ఖుషి టైటిల్ సాంగ్ వినగానే బాగా నచ్చింది. ఆ పాట ముందు మోషన్ పోస్టర్ కు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అనుకున్నాం. ఇంప్రెసివ్ గా ఉండటంతో సామ్, శివ, నేను కలిసి హేషమ్ తో మాట్లాడి దాన్ని ఫుల్ సాంగ్ చేశాం. ఖుషి పాటలను విన్నప్పుడు ఈ మ్యూజిక్ ను సెలబ్రేట్ చేసుకోవాలని అనుకున్నాం. అలా మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించాం. ఆ మ్యూజిక్ కన్సర్ట్ టైమ్ లో ఆరోగ్యం బాగా లేకున్నా సమంత పార్టిసిపేట్ చేసింది. ఆ స్టేజీ మీద సమంతతో లైవ్ పర్ ఫార్మ్ చేశాను. సమంత తెలివైన అమ్మాయి. శివ, నేను మూవీ గురించి డిస్కస్ చేసేప్పుడు ఆమె మంచి ఐడియాస్ చెప్పేది. మా ఇద్దరిలో చాలా సిమిలారిటీస్ ఉన్నాయి. మేమిద్దరం మిడిల్ క్లాస్ నుంచి వచ్చాం కాబట్టి డబ్బు,లైఫ్ గురించి ఒకేలా ఆలోచనలు ఉంటాయి. అలాగే మా ఇద్దరికీ హిస్టరీ అంటే ఇష్టం. సమంత దేవుడిని ఆరాధిస్తుంది. నేను మతపరమైనవి, దేవుడి గురించి డౌట్స్ అడుగుతుంటా. సమంతతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంటుంది. నాకు ఆర్కిటెక్చర్ ఇష్టం. మా ఇంట్లో డెకరేషన్ ఎలా ఉండాలో నేనే సెలెక్ట్ చేశా. ఫ్యూచర్ లో ఒక ఫామ్ కొని దాన్ని నాకు నచ్చినట్లు డిజైన్ చేయించుకోవాలని అనుకుంటున్నా. నాకు లైఫ్ లో ఎన్నో సాధించాలని ఉంది. అందుకు కావాల్సిన ఇన్స్పిరేషన్ ఉంది. అందుకే నాకు ఎవర్నో చూసి ఇన్స్ పైర్ కావాల్సిన అవసరం రాలేదు. అమ్మా నాన్నలను బాగా చూసుకోవాలనే డ్రీమ్ ఉండేది. రెంట్స్ కట్టడం, మంత్లీ నీడ్స్ కు డబ్బులకు ఇబ్బందులు పడటం వంటివి చూశాను. ఇలాంటి వాటి నుంచి బయటపడి కంఫర్ట్ గా ఉండాలనే డ్రీమ్ ఉండేది. అలాగే ఇంట్లో, ఫ్యామిలీలో, సొసైటీలో నేనంటే గౌరవం ఏర్పడాలని కోరుకున్నా. ఇవన్నీ చేయాలంటే మనం ధైర్యంగా ప్రయత్నాలుచేయాలి. లైఫ్ లో డబ్బు, గౌరవం ముఖ్యమని అనుకుంటా. నన్నెవరైనా అగౌరవంగా చూస్తే క్షమించను. నాకు డ్రీమ్ క్యారెక్టర్స్ అంటూ ప్రత్యేకంగా ఏమీ లేవు. ఇప్పుడు చేసిన ఖుషి, తర్వాత చేస్తున్న వీడీ 12, వీడీ 13 సినిమాలకు సూపర్బ్ స్క్రిప్ట్స్ ఉన్నాయి. అలాంటి స్క్రిప్ట్స్ లో నటిస్తానని ఊహించలేదు.



# సెప్టెంబర్ 7న 'జవాన్'

ఎట్టకేలకు ఎన్నో రోజులుగా అభిమానులు, ప్రేక్షకులు ఎదురు చూసిన సమయం రానే వచ్చింది. వారి నిరీక్షణకు తెర పడింది. గురువారం షారూఖ్ ఖాన్ హీరోగా నటించిన భారీ బడ్జెట్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'జవాన్' ట్రైలర్ విడుదలైంది. బాలీవుడ్ కింగ్ ఖాన్ షారూఖ్ నటించిన చిత్రం 'జవాన్'. అట్లీ దర్శకుడు. నయనతార ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది. విజయ్ సేతుపతి ప్రతినాయకుడిగా మెప్పించనున్నారు. శుక్రవారం నుంచి ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 7న ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది. రీసెంట్ టైమ్ లో 'జవాన్ ప్రివ్యూ' పేరుతో విడుదల చేసిన గ్లింప్స్ కు అమేజింగ్ రెస్పాన్స్ రావటంతో పాటు అందరికీ ఇదొక సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అనుభూతినిస్తుందని ఫిక్స్ అయ్యారు. సినిమా ఎప్పుడెప్పుడొస్తుందా అని ఎదురు చూడసాగారు. సినిమాలోని సాంగ్స్, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్సులు, షారూఖ్ ఖాన్ మాగ్నటిక్ పెర్ఫామెన్స్ అన్నీ సినిమాపై అంచనాలను పెంచుతూ వచ్చాయి. ఈ క్రమంలో విడుదలైన జవాన్ ట్రైలర్ చూసిన అభిమానులు ఊర్రుతలూగుతున్నారు.

# కేథరిన్ థెరిసా 'ప్రొడక్షన్ నంబర్ వన్' ఫస్ట్ షెడ్యూల్ పూర్తి!!

"జార్జిరెడ్డి, వంగవీటి' వంటి వరుస విజయాలతో దూసుకెళ్తున్న వెర్సటైల్ యాక్టర్ సందీప్ మాధవ్ మరొక డిఫరెంట్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.. గ్లామరస్ బ్యూటీ కేథరిన్ థెరిసా ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. శ్రీ మహా విష్ణువు మూవీస్, పల్లి పైడయ్య ఫిలిమ్స్ పతాకాలపై సోమ విజయ్ ప్రకాష్ నిర్మాణంలో టాలెంటెడ్ డైరెక్టర్ అశోక్ తేజ (ఓదెల రైల్వే స్టేషన్) ఫేమ్ దర్శకత్వంలో దావులూరి జగదీష్, పల్లి కేశవరావు సంయుక్తంగా నిర్మిస్తున్న 'ప్రొడక్షన్ నంబర్ వన్' చిత్రం ఫస్ట్ షెడ్యూల్ దిగ్విజయంగా పూర్తిచేసుకుంది.. ఈ చిత్ర విశేషాలను నిర్మాతల్లో ఒకరైన దావులూరి జగదీశ్ తెలుపుతూ " హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రాజీవ్ నాయర్ నేతృత్వంలో వేసిన అద్భుతమైన పోలీస్ స్టేషన్, హీరో హౌస్, హీరోయిన్ హౌస్ సెట్స్ లలో భారీ తారాగణంతో సినిమాలోని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలని చిత్రీకరించామ్.. మలి షెడ్యుల్ సెప్టెంబర్ నాలుగు నుండి ప్రారంభించి కంటిన్యుస్ గా జరపాలని ప్లాన్ చేశాం. టైటిల్ ని సెప్టెంబర్ 6న ప్రకటించనున్నాం.. చాలా కాలం తర్వాత ముఖ్యమైన పాత్రలో "ఆది" ఫేం కీర్తిచావ్లా నటిస్తోంది. అలాగే సినిమాలో ఒక కీలక పాత్రలో రాజ చెంబోలు నటిస్తున్నారు.



# సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'మ్యాడ్'

సూర్యదేవర నాగవంశీ తెలుగు చిత్రసీమలో అగ్ర నిర్మాతల్లో ఒకరిగా ఎదిగారు. సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుటుంబం నుండి వచ్చిన ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో తనకంటూ ప్రత్యే[...] గుర్తింపుని, గొప్ప పేరుని సంపాదించుకున్నారు. వరుస సినిమాలతో దూసుకుపోతున్న సితార సం[...] వైవిధ్యమైన చిత్రాలను అందిస్తోంది. అలాగే, సూర్యదేవర నాగ వంశీ తన నిర్మాణ సంస్థ ద్వారా ప్ర[...] భావంతులైన దర్శకులకు అవకాశాలు ఇవ్వడంపై దృష్టి సారించారు. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సతీమణి సాయి సౌజన్య సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్[...] మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తెలుగులో నాణ్యమైన సినిమాకు పర్యాయపదాలుగా మారాయి[...] ఈ నిర్మాణ సంస్థలు ఇతర భాషలతో పాటు పాన్‌ఇండియా మార్కెట్ లోకి కూడా ప్రవేశించాయి[...] తాజాగా సూర్యదేవర నాగ వంశీ, రక్షా బంధన్ సందర్భంగా తమ సంస్థ నుండి ఒక ప్రత్యేక చిత్రాని[...] ప్రకటించారు.




Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.